తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక


# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక : 288 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం, జనవరి 26, 2025, పేజీలు - 12 వెల: 5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur








## పద్మ పురస్కారాల ప్రకటన

● దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, నటుడు బాలకృష్ణకు పద్మభూషణ్..



**న్యూఢిల్లీ,జనవరి 25:** కేంద్రం ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రక టించి ంది. వివిధ రంగాల్లో విశేష సేవలు అంది ంచిన వారికి భారత గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా పద్మ అవార్డులు ప్రకటించడం ఆనవా యితీగా వస్తున్నది. ఈసారి మొత్తం 139 మందికి కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటిం చింది. ఇందులో ఏడుగురికి పద్మవి భూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులకు ఎంపిక చేసింది. తెలంగాణ నుంచి ఇద్దరికి పద్మ అవార్డులు వరించాయి. నాగేశ్వం ెరెడ్డికి (వైద్యరంగం) పద్మభూ షణ్ అవార్డుకు ఎంపికయ్యారు. మంద కృష్ణ మాదిగ (ప్రజావ్య వహారాలు) పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. ఏపీ నుం చి ఐదుగురు పద్మ అవార్డులకు ఎంపిక య్యా రు. కళల విభాగంలో హీరో బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డును కేంద్రం ప్రకటించింది. అలాగే, కేజీఎఫ్ నటుడు అనంత్ నాగ్‌కు పద్మ భూషణ్, ప్రముఖ తమిళ హీరో అజిత్‌కుమా ర్‌కు పద్మభూషణ్, ప్రముఖ సినీ నటి, నృత్య కళాకారిణి శోభనకు పద్మభూషణ్ అవార్డులను ప్రకటిం చింది. కేఎల్ కృష్ణ (సాహి త్యం-విద్యా రంగం), మాడుగుల నాగఫణి శర్మ (కళ లు), మిర్యాల అప్పారావు (కళలు-మరణాన ంతరం), వాదిరా జు రాఘవేంద్రాచార్య పంచము ఖి(సాహిత్యం-విద్యారంగం)కు పద్మశ్రీ అవార్డులు వరించాయి.



## నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

● గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక
● అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
● పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
● గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు

**/హైదరాబాద్,జనవరి25:** గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది.

వివరాలు 2లో

## ప్రతి అవినీతి వెనకగా గంగుల హస్తం

● ఆయన ఏనాడూ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు
● కరీంనగర్ మేయర్ సునీల్ రావు సంచలన వ్యాఖ్యలు



**కరీంనగర్,జనవరి25:** కరీంనగర్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై కరీంనగర్ మేయర్ సునీల్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో భాజపాలో చేరిన అనంతరం సునీల్ రావు మాట్లాడారు. 'తెదేపా నుంచి వచ్చినప్పటికీ.. ఇప్పటికీ గంగుల కమలాకర్ ఆర్థిక పరిస్థితి ఏంటి? టెండర్ల తర్వాత కమిషన్లు ముడితే చాలు.. ఆ తర్వాత గంగుల కనిపించరు. ఆ పనుల గురించి అసలు పట్టించుకోరు. కరీంనగర్‌లో జరిగిన ప్రతి కుంభకోణం వెనక ఆయన పాత్ర ఉంది. బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ నగర అభివృద్ధి జరిగిందని అన్నారు. అభివృద్ధి కోసమే తాను బిజెపిలో చేరానని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిని గంగుల కమలాకర్ ఏనాడూ పట్టించుకోలేదు. డ్రైనేజీ నీళ్ల

వివరాలు 2లో



## కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

● నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు

**/హైదరాబాద్,జనవరి25:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మునిరాబాద్‌లోని

వివరాలు 2లో

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

● మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత
● గ్రామసభలో లబ్ధిదారులు హాజరయ్యేలా చూడాలి
● కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు




**హైదరాబాద్,జనవరి25:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక

వివరాలు 2లో

## లక్ష్యం దిశగా దేశం పయనం

● ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
● విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
● జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ,జనవరి 25:** ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నా రు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమై న ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం

వివరాలు 2లో

## కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే

● ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు
● రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
● లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
● కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**/కరీంనగర్,జనవరి25:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - నేడు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు



**/హైదరాబాద్,జనవరి25:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం ట్రాఫిక్ అంక్షలు అమల్లోకి రానున్నాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రాండ్స్‌లో

వివరాలు 2లో

## తెలంగాణ హైకోర్టులో నలుగురు న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం

**/హైదరాబాద్,జనవరి25:** తెలంగా ణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగు రు అదనపు న్యాయమూర్తులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు, జస్టిస్ ఇ తిరుమలదేవి, జస్టిస్ బీఆర్ మధు సూదన్‌రావుతో హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్ రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బీఆర్ మధుసూదన్ రావు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇక 42 మంది న్యాయమూర్తులు ఉండాల్సిన తెలంగాణ హైకోర్టులో ప్రస్తుతం 26 మంది సేవలందిస్తున్నారు. ఈ నలుగురి నియామకంతో ఆ సంఖ్య 30కి చేరింది.

## నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రతి అవినీతి వెనకగా గంగుల హస్తం

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించకుండా మానేరు రివర్ ఫ్రంట్ పేరిట నిధులు వృథా చేశారు. నగర అభివృద్ధి ఆగిపోవద్దని నేను ఇంతకాలం సైలెంట్‌గా ఉన్నా. చెక్‌డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోయాయి? చెక్‌డ్యామ్‌లు, రోడ్ల కాంట్రాక్టర్లంతా గంగుల బినామీలే. నాకు మేయర్ పదవి రాకుండా ఆనాడే అడ్డుపడ్డారు. కేవలం కేంద్ర నిధులతోనే నగర అభివృద్ధి జరిగింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేస్తాం.

## కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులుకూడా నివాళి అర్పించారు. సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

## నేడు మందు, మాంసం దుకాణాలు బంద్

వరంగల్,జనవరి25: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వైన్ షాపులు, మాంసం దుకాణాలు బంద్ కానున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎలాంటి జంతువులను వధించరాదని, అన్ని చికెన్, మటన్, చేపల మార్కెట్లు రేపు మూసివేయాలని అధికారులు సూచిం చారు. ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరిం చింది. చాలా పట్టణాల్లో ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి.

## 12మందికి పోలీస్ విశిష్ట సేవా మెడల్స్

/హైదరాబాద్,జనవరి25: స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ యేటా రెండు సార్లు పోలీసు పతకాలను ప్రకటిస్తుందనే విషయం తెలిసిందే. దీనిలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకుని తాజాగా పోలీసు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొ త్తం 942 మంది ఇలా గ్యాలంట్రీ/సర్వీసు పతకాలకు ఎంపిక య్యారు. శనివారం అవార్డుల జాబితాను ప్రకటించింది. ఇందు లో 746 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటో రియస్ సర్వీస్), 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 95 మందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ పతకాలను ప్రకటించింది. ఈ పతకాలలో తెలంగాణ నుంచి 12 మందికి పోలీస్ విశిష్ట సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) మెడల్స్ దక్కాయి. అలాగే తెలంగాణ నుంచి పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్ రాజ్ రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపిక య్యారు. ఇక ఏపీ నుంచి చీఫ్ హెడ్ వార్డర్ కడాలి అర్జున రావు, వార్డర్ ఉంద్రాజవరపు వీరవెంకట సత్యనారాయణకు కరెక్షనల్ సర్వీస్ విభాగంలో పోలీస్ విశిష్ట సేవా పతాలకు ఎంపికయ్యారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ కూడా ట్యాపింగ్

/హైదరాబాద్,జనవరి25: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. 2023 నవం బర్ 15 నుంచి 30 మధ్య 15 రోజుల పాటు ట్యాప్ అయినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఆయన పీఏ నిన్న విచారణకు హాజరయ్యారు. 2023 డిసెంబర్ అధికార మార్పిడి తర్వాత ఫోన్ ట్యాపింగ్ వెలుగులోకి వచ్చింది. బీజేపీ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి 2023 గవర్నర్‌గా నియమితులయ్యారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

రిపబ్లిక్ డే, రాజ్ భవన్ ఎట్ హోం కార్యక్రమాల దృష్ట్యా ట్రాఫిక్ అంక్షలు విధించనున్నారు. జనవరి 26న ఉదయం 7.30 గంటల నుంచి 11.30 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు రాజ్ భవన్ పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ అంక్షలు విధించారు.పంజాగుట్ట, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ మార్గంలో వచ్చే వాహనాదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలైన టివోలీ ఎక్స్ రోడ్స్, ఎలాజా ఎక్స్ రోడ్స్ మార్గాలను మూసివేయనున్నట్లు తెలిపారు.

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

- 18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు
- దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి
- కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్



/హైదరాబాద్,జనవరి25: టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

## కమిషన్ ముందుకు ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు

- పనులు సరిచూసుకునే బాధ్యత మీపై లేదా
- టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉంటే ప్రభుత్వాన్ని అడగరా
- పనుల అవకతవకలపై నిలదీసిన కమిషన్ ఛైర్మన్ ఘోష్

/హైదరాబాద్,జనవరి25: ప్రాజెక్టుల పనులు ప్రారంభించేముందు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో సరిచూసుకోవాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలపై లేదా అని కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. టెండర్ల వ్యవహారం అసమగ్రంగా ఉన్నప్పుడు వాటి గురించి ప్రభుత్వాన్ని అడగాలని.. ముందే జాగ్రత్తలు తీసుకొని ఉంటే నష్టం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. అన్నారం బ్యారేజీని నిర్మించిన ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులు నాగ మల్లికార్జునరావు, శేఖర్ దాస్ ..కాళేశ్వరం కమిషన్ ఎదుట శనివారం విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. పనులకు సంబంధించిన ఒప్పందాలు, అందులోని అంశాలు, పనుల ప్రారంభం, ఆలస్యానికి గల కారణాలు, తలెత్తిన సమస్యలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై వారిని ప్రశ్నించారు. బ్యారేజీ ప్రతిపాదిత లోకేషన్ మార్చడం, భూమి అప్పగింతలో ఆలస్యం జరగడంతోనే పనుల ప్రారంభానికి కొంత సమయం పట్టిందని ఆఫ్కాన్స్ ప్రతినిధులు వివరించారు. సైట్‌కు వెళ్లేందుకు మార్గం కూడా లేకపోవడంతో ఏడాది పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమైన పనులు చేసేటప్పుడు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని.. కేవలం కాంట్రాక్టు, డబ్బులు వస్తున్నాయి కదా అని మాత్రమే చూసుకుంటే ఎలా అని కమిషన్ ప్రశ్నించింది. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలో ఏడాదికే సమస్యలు ఎందుకు వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. ఈపీసీ ఒప్పందం అయి ఉంటే సర్వే సహా అన్ని అంశాలను తామే చూసుకునేవాళ్లమని ఆఫ్కాన్స్ ప్రతినిధులు చెప్పారు. ప్రొటెక్షన్ వర్క్స్ విషయమై నీటిపారుదలశాఖతో సంప్రదింపులు జరిపినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం

## లక్ష్యం దిశగా దేశం పయనం

(మొదటి పేజీ తరువాయి)

త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు.ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్య్రం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్య్రం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ‌నాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ‌రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సం.ల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)



ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపానని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే

ఆదివారం,
జనవరి 26, 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండండి










**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అపరిచిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదు. ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందండి.

సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు ట్రాఫిక్ రూల్స్ పై అమీన్ పూర్ పట్టణ యువతకు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థి, విద్యార్థులకు అవగాహణ కార్యక్రమం.

పటాన్ చెర్వు సబ్-డివిజన్ పోలీసుల ఆద్వర్యంలో బాలాజీ ఫంక్షన్ హాల్ అమీన్ పూర్ నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రంలో విద్యార్థిని, విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. గారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని అన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా అమీన్ పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటున్నాయని, సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యావంతులే అధికం అన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరాని, డిజిటల్ అరెస్ట్ అని చేసే కాల్స్ ను నమ్మరాదని అన్నారు. అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. అమాయక ప్రజల బాలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చుని, ఇంటి వద్ద పెద్దవారికి కూడా ఈ సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.



మాదకద్రవ్యాలు దుర్వినియోగం గురించి మాట్లాడుతూ.. డ్రగ్ మహామ్మారి బారినపడి యువత జీవితాలను పాడు చేసుకుంటున్నారని, మాదకద్రవ్యాలను వినియోగించడం మన దేశంలో నిషేదించడం జరిగిందని గుర్తించాలన్నారు. మొదట చిన్న,చిన్న సరదాలు పోయి అదికాస్త వ్యాసనంగా మారే అవకాశం ఉందని, మాదకద్రవ్యాల వినియోగంలో జీవితాలు చిత్తు అవుతాయని గుర్తించాలన్నారు.

గంజాయి అక్రమ రవాణా, అమ్మకం మరియు సేవించిన వారి పై చట్ట రిత్య కఠిన చర్యలు జరుగుతుందని, మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు తెలిసినట్లైతే అట్టి వారిపై కేసు నమోదు చేసి, విద్యాసంస్థల నుండి టర్మినేట్ చేయించడం జరుగుతుందన్నారు. డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చుడంలో జిల్లా పోలీసులకు సహకరించాలని విద్యార్థిని, విద్యార్థులు సూచించారు.

**ట్రాఫిక్ రూల్స్:** ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని, మోటర్ సైకిల్ నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్, కార్ డ్రైవ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. మైనర్ లకు వాహనాలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఆలోచన చేయాలని, మైనర్లు వాహనాల నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, వాహనాలు నడుపుతూ ఫోన్ మాట్లాడరాదని, పరిమిత వేగంలో నడపాలని సూచించారు. మీ తల్లిదండ్రులు మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉంటారని గుర్తు చేస్తూ, వారి ఆశయాలను వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత స్థానాలకుచేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డియస్పి వేణుగోపాల్ రెడ్డి, అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ పి. నరేష్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలూ నాయక్ వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, అమీన్ పూర్ పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా నూతన డైవిష్కరణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'తెలంగాణ ఆగ్రి డాక్టర్స్ అసోసియేషన్' డైరీ -2025 మరియు క్యాలెండర్ అవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అందరు రైతులకు అందుబాటులో ఉంటు సలహాలు, సూచనలు అందజేయాలని సూచించారు . ఈ సందర్భంగా అందరికి 2025 నూతన సంవత్సరము శుభాకాంక్షలు తెల్పారు. ఈ కార్యక్రములో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. శివప్రసాద్ చైర్మన్- అగ్రిడ్రాక్టర్స్ అసోసియేషన్. అంబికాసాని రాజు.వ్యవసావం అధికారులు శ్రీనివాస్ ప్రసాద్. ఉష. ప్రవీన. సంధ్య. సుందరి. ఉషశ్రీ. నెలవంక. శ్రీకాంత్. రాహుల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ చింతకుంట సాయికుమార్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**తెలుగు వెలుగు ప్రతి రాయికల్ .జనవరి 25.- మద్దతుగా నిలిచిన జర్నలిస్ట్ మిత్రులు**
- పోలీస్ స్టేషన్ లో పిర్యాదు- రాయికల్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ పెక్టర్ అప్ పోలీస్ సుధీర్ రావు కు బాధిత జర్నలిస్ట్ చింతకుంట సాయికుమార్ తో పాటుకు మద్దతుగా జర్నలిస్ట్ శ్రేణులు పిర్యాదు పత్రం సమర్పించారుఇట్టి సందర్భంగా జర్నలిస్ట్ జె ఎ సి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ కోశాధికారి మచ్చ శేఖర్ సీనియర్ జర్నలిస్ట్ లు ఎండిముజాఫర్ ,సింగిడి శంకర్,లుఇట్టి సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ సాయికుమార్ పై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు తేదీ 24- 01-2025 నాడు అనగా రాత్రి 11 గంటల సమయం నుండి 11-30 మధ్యలో బయట కుక్కలా అరుపు లు బాగా ఉండడంతో ఏంటి దో చూద్దాం గెట్ తీసుకోని బయటకు వచ్చిన ఆయన పై బైక్ మీద వచ్చి మొహానికి మాస్క్ ధరించిన ముగ్గురు వ్యక్తులు అతని పై రాడ్డు లతో దాడి చెయ్యగా అతనికి గాయం అయ్యింది

జర్నలిస్ట్ లను మనిషి కంగా శారీరకంగా దెబ్బ తీసే ఇలాంటి దాడులు అన్యాయం అని పోలీసు విచారణ త్వరితగతిన చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో
సయ్యద్ రసూల్,వాసం లింబద్రి గంగాధర్ సురేష్
మహమ్మద్ రషీద్, మలావత్‌వెంకటేష్, ఉమ్మడి విజయ్ కుమార్
యాచమనెని కిరణ్ రావు ఏనుగంటి రవి, అనుపురం లింబద్రి గౌడ్,మహ్మద్ షకీర్ గన్నవరం గంగాధర్ కొండ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు

# క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సింగరేణికి పూర్తి సహకారం

**- ఐఐటీ హైదరాబాద్ మేథో విజ్ఞానాన్ని సాంకేతికతను అందించేందుకు సంసిద్ధం**

**- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 25(తెలుగు వెలుగు):**బొగ్గు మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమక్షంలో ఇటీవల ఐఐటీ హైదరాబాద్ తో కీలక ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందానికి కొనసాగింపుగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో



ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి నేతృత్వంలో ప్రొఫెసర్ల బృందం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ నేతృత్వంలో డైరెక్టర్లు, సీనియర్ మైనింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైంది. క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించేందుకు సింగరేణి చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ ఐఐటీ పూర్తి సహకారం అందిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్లో బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా క్రిటికల్ మినరల్స్ మైనింగ్, ప్రాసెసింగ్లోనూ సింగరేణిని దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దేందుకు మేథో విజ్ఞానాన్ని సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది.రిన్యూవబుల్ ఎనర్జీ ఎలక్ట్రిక్ వెహికిల్స్ ఎలక్ట్రానిక్స్ తయారీలో క్రిటికల్ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని బిఎస్.మూర్తి తెలిపారు. హరిత ఇంధనాన్ని ప్రోత్సహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ది కీలక పాత్ర అన్నారు. ఐఐటీ హైదరాబాద్లో నిపుణులు ఈ రంగంలో ఇప్పటికే పరిశోధనలు చేస్తున్నారని, ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీలైన మోనాష్, సిడ్నీలోని న్యూ సౌత్ వేల్స్ యూనివర్సిటీలతో ప్రత్యేక ఒప్పందం ఉందని చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల సహకారంతో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా సింగరేణి ఉద్యోగులకు ఐఐటీ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందించడం వారి నైపుణ్యాలను మెరుగుపరచడం మైనింగ్ రంగంలో డ్రోన్లు కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలనుఅనుసంధానం చేయడానికి తోడ్పాటును అందిస్తామన్నారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని అంకుర పరిశ్రమల యూనిట్ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణితో మేథో విజ్ఞానాన్ని పంచుకోవడానికి ఐఐటీ హైదరాబాద్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. త్వరలోనే క్రిటికల్ మినరల్స్ పై సింగరేణి అధికారులకు అవగాహన కల్పించేందుకు ఐఐటీ హైదరాబాద్ నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక వర్కుషాప్ను నిర్వహిస్తామన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్ లోనూ అరుదైన ఖనిజాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలిందని వీటిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపైనా పరిశీలించాలని ఐఐటీ హైదరాబాద్ బృందాన్ని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వరరెడ్డి, సింగరేణి భవన్ నుంచి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిపుణులు సందీప్ హామిల్టన్, ఐఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ నరసింహా, అసిస్టెంట్ ప్రొఫెసర్ అశోక్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

### అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను బాగస్వామ్యం చేయాలన్నారు . ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన రాజ్యాంగమే మన బలం

**- అందరం గౌరవించుకోవాలి - సింగరేణి భవన్ సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతి ఏర్పాటు కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 25(తెలుగు వెలుగు):** 76వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో భారత రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతిని పొందుపరచడం జరిగింది. దీనిని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనదని అదే ప్రజలందరి బలమన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అందరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగ ప్రతిని సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో పొందుపరిచినట్లు వివరించారు. భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయులను ఎప్పుడూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్)ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కె టింగ్)డి.రవి ప్రసాద్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మందలపు రోజా రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్...



**తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి** కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ సొసైటీ వద్ద రెనోవా హాస్పిటల్ వారి సౌజన్యంతో మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఈ టెస్ట్ ల గురించి వాటి యొక్క ప్రత్యేకతలు గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు ఈ టెస్టులు గురించి వివరాలు తెలియజేయడం జరిగింది. లివర్ ఏ విధంగా ఉంటుంది. ఆ అవయవానికి సంబంధించి డాక్టర్లు క్లుప్తంగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇలాంటి టెస్టులు ప్రస్తుతానికి ఎక్కడ అందుబాటులో లేదని ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు మందలపు సాయిబాబా చౌదరిని అభినందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మందికి పైగా హాజరయ్యి లివర్కు సంబంధించిన టెస్టులు చేపించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న గోరే, కాలనీవాసులు శ్యామలరాజు, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలకు “నవ లిమిటెడ్” చేయూత అభినందనీయం

**- ఓ ఎస్ డి పరితోష్ పంకజ్**
**- వెల్ఫేర్ హాస్పిటల్ కి ఫిజియోథెరపీ పరికరాలు అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 25(తెలుగు వెలుగు):** పాల్వంచ నవ లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం వెల్ఫేర్ ఆస్పత్రికి నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం ఫిజియోథెరపీ ఎక్విప్మెంట్ పరికరాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఓఎస్డి పరితోష్ పంకజ్ పాల్గొని ఫిజియోథెరపీ ల్యాబ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 లక్షల రూపాయల ఫిజియోథెరపీ పరికరములు వెల్ఫేర్ హాస్పిటల్ కి అందచేయడం గొప్ప విషయం అని నవ లిమిటెడ్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ పరికరములను ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గ్రే హ్యాండ్స్ పోలీస్ సిబ్బందికి సూచించారు. అనంతరం సి.యస్ ఆర్ జనరల్ మేనేజర్ ఎంజిఎం.ప్రసాద్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ సియస్ఆర్ సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ డిజిఎం కృష్ణారావు వెల్ఫేర్ ఆఫీసర్, పోలీస్ సిబ్బంది, సి.యస్ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటిపల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన దుస్తుల పంపిణీ





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 25(తెలుగు వెలుగు):** చుంచుపల్లి మండలం పెనగడప గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు శనివారం నూతన వస్త్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా తాటిపల్లి సేవ ట్రస్ట్ అధ్యక్షుడు తాటిపల్లి శంకర్ బాబు మాట్లాడుతూ తన తండ్రి స్థాపించిన ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు వెయ్యి మందికి వస్త్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో వాష్ రూంలు నిర్మాణం కోసం 15 వేల నగదు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యా దానం మిన్న అని పేద విద్యార్థులకు చదువుకు సహాయం చేస్తున్న తాటిపల్లి సేవ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినులకు 60 మందికి నూతన వస్త్రాలతో పాటు వాష్ రూమ్ ల బాగు చేయడానికి సహాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం తాటిపల్లి శంకర్ బాబును ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల బృందం సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, కరీం, శాంతి శ్రీ, సరస్వతి, శ్రీనివాస్, బాలు, ప్రేమ్ కుమార్, శశికళ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి. తాసిల్దార్ గ్రేసీ బాయ్..**



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్** ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశాభివృద్ధికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని పెద్ద శంకరంపేట మండల తహసీల్దార్ గ్రెసి బాయ్ అన్నారు.. 75 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. మండల అధికారులు, అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ర్యాలీలో పాల్గొని “ఓటు విలువ తెలుసుకో.. నీ తలరాత మార్చుకో”అంటూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్.. ఆర్ఐ రమేష్ ఎంఈఓ వెంకటేశం..ఏఎస్ఐ సునీత ఆయా పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు..

# భౌతిక దేహానికి నివాలర్పించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి జనవరి 25** నాగల్ గిద్ద మండలానికి చెందిన నారాయణఖేడ్ నియోజకవర్గ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిశెట్టి గారి తల్లి మరణించి విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక దేహనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ సర్పంచ్ జగ్గప్ప, నాయకులు పండరి, సునీల్ పటేల్, మోహన్, రమేష్ తదితరులు ఉన్నారు.

# ఆదివారం 26న ఇరక్ పల్లి గ్రామానికి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి రాక



**తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి జనవరి 25**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఇందిరమ్మ ఇళ్లు మరియు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ఎంపిక పత్రాలను అందజేయడానికి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి రానున్నారని ఇరాక్ పల్లి మాజీ సర్పంచ్ విట్టల్ రావు పాటిల్ ఒక ప్రకటనలో తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగల్ గిద్ద మండల ప్రజా ప్రతినిధులు నాయకులు మరియు లబ్ధిదారులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు

# మంత్రి దుర్గేష్ కు వివాహా పత్రిక అందించిన ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో** ఫిబ్రవరి 8 వ తేదీన హైదరాబాద్ జూబ్లీహిల్స్ జె ఆర్ సి కన్వెన్షన్ విష్పార్ వ్యాలీలో అంగరంగవైభవంగా జరిగే తూ.గో.జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు మనోజ్ రెడ్డి వివాహానికి ఆహ్వానిస్తూ శనివారం రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు రాజమహేంద్రవరం లో ఎమ్మెల్యే నల్లమిల్లి శుభలేఖ అందజేశారు.యువనేత మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహానికి ఇప్పటికే పలువురు ప్రముఖులను ఆహ్వానించిన ఎమ్మెల్యే అనపర్తి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావుకు ద్వారపూడిలో శుభలేఖ అందజేశారు.ఎమ్మెల్యేతో పాటు ఎన్డీఏ నేతలు సత్తి దేవదాన రెడ్డి,రావాడ నాగు తదితరులు ఉన్నారు.

# దళితులతో ఎంపీ, ఎమ్మెల్యేలు సహపంక్తి భోజనం



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోటి కేశవరంలో గౌరవ్ సం విధాన్ అభియాన్ యోజనలో భాగంగా దళిత వాడలో దళితులతో కలిసి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి, అనపర్తి,రాజానగరం ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,బత్తుల బలరామకృష్ణ సహపంక్తి భోజనం స్వీకరించారు. శనివారం సహపంక్తి భోజనం స్వీకరించిన వారిలో ఎంపీ, ఎమ్మెల్యే లతోపాటు రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, ఇంకా పలువురు ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు
## మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్





**తెలుగు వెలుగు జనవరి 25 శంకర్ పల్లి** మున్సిపాలిటీ పరిధిలో ఐదు సంవ త్సరాల కాల పరిమితిలో దాదాపు 100 కోట్ల రూపాయల పనులు చేసి శంకర్పల్లి పట్టణ రూపు రేఖ లను మార్చేందుకు అవకాశం కల్పిం చిన మున్సి పల్ పరిధిలోని ప్రజలందరికీ మనసా వాచా కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్ కోవిడ్ సమయం లో ఉచితం గా నిత్య అవసర సరుకులు పంపిణీ చేయడం,మున్సి పాలిటీ పరిధిలో గతంలో ఎప్పుడూ లేనంత అభివృద్ధి కి దోహదం పడడం జరిగిందని ఆమె పేర్కొన్నారు, ఐదు సంవత్సరాల కాల పరిమితిలో దాదాపు రెండు సంవత్సరాలు కోవిడ్ కారణంగా కాలపరి మితిని సద్వినియోగం చేసుకోలేకపోయామని మిగిలిన మూడు సంవత్సరాలను ఉపయోగిం చుకొని రంగారెడ్డి జిల్లాలో శంకర్ పల్లి మున్సి పాలిటీని గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టేం దుకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీ చేవెళ్ల పార్ల మెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి ప్రస్తుత చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తోడ్పాటు తో పట్టణ పరిధిలో అనే క కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆమె తెలి పారు, మున్సిపాలిటీగా మారిన తర్వాత శంక ర్పల్లి నుండి హైదరాబాద్ వెళ్లే రహదారి పట్ట ణానికి వన్నెతెచ్చిందని ఆమె తెలిపారు, శంకర్ పల్లి నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు గతంలో ఎలా ఉండే మున్సిపాలిటీగా మారిన తర్వాత ఎలా మారిందో ప్రజలు గమనించాలని ఆమె కోరారు, మున్సిపాలిటీలో చేసిన ప్రతి కార్యక్రమం వెనకా ల మా కౌన్సిల్ కృషి ఉందని ఆమె తెలిపారు, కొన్ని సందర్భా లలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారి సహకారం తోముఖ్యమంత్రి స్థాయి వరకు వెళ్లి పట్ట ణానికి చెందిన అనేక పనులు మంజూ రు చేయించు కొని రావడం జరిగిందని ఆమె వివరిం చారు, పట్టణ పరిధిలో గతంలో ఎప్పుడూ లేనంత సిమెంట్ రోడ్లు ఏర్పాటుతో పట్టణ రూపురేఖలన్నీ మార్చేందుకు కౌన్సిలర్ల సహకారంతో పూర్తి చేయడం జరిగిందని ఆమె వివరించారు అభివృద్ధి పథంలో పట్టణాన్ని మరింత ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు రాబోయే రోజుల్లో చేపట్టవలసిన పనులను నిర్ణ యించి అందుకు శంకుస్థాపనలు చేసి సంబంధిత విభాగాల నుండి నిధులను కూడా కేటాయింపు చేయించడం జరిగిందని ఆమె తెలిపారు,మా ల క్ష్యాన్ని పూర్తి చేసేందుకు అవకాశం ఉన్న మేరకు పనిచేయడం జరిగిందని అందుకు సహకరించిన మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు కౌన్సిలర్లకు కో ఆప్షన్ మున్సిపల్ సిబ్బందికిప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# రవీందర్ గౌడ్ కి గౌరవ డాక్టరేట్ ప్రదానం



**శంకర్పల్లి మండలంతెలుగు వెలుగు జెనెరల్ 25** మిర్జాగూడ తాజా మాజీ సర్పంచ్ జి రవిందర్ గౌడ్ సేవలను కెనడాకు చెందిన బ్రోమిటోన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గుర్తించి కర్ణాటకలోని బెంగళూర్ పట్టణం లో శనివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ అధికారి శివప్ప , సురేష్ గుప్తాలు రవీందర్ గౌడ్ కి పట్టాని అందజేశారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం మిర్జాగూడ అభివృద్ధిని 3 నెలల క్రితం విశ్వవిద్యాలయ బృందం సందర్శించి ఊరిలో అభివృద్ధి తీరును పరిశీలించారు. గ్రామంలో కల్పించిన కనీస వసతులు, రోడ్డు అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సహాయసహకారాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామా అభివృద్ధితోపాటు సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడిగా జిల్లాలో కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. దీంతో రవీందర్ గౌడ్ కి గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. సమాజ అభివృద్ధికి సహకరించిన రవీందర్ గౌడ్ పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డా. రవీందర్ గౌడ్ మాట్లాడుతూ అవార్డులు ఆభరణం కాదని మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటివారికి సాయమందించడమే తన లక్ష్యమన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు.ం

# ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల వితరణ



**తెలుగు వెలుగు జనవరి 25** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల మన్మర్రీ లో విద్యార్థులకు కబడ్డీ,ఖోఖో, రన్నింగ్,మ్యూజికల్ చైర్స్,లెమన్ అండ్ స్పూన్,సూది దారం,కప్పగంతులు,తదితర ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. వీటికి సంబంధించిన బహుమతుల కోసం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బంద వెంకట్ రెడ్డి ఐదు వేల రూపాయల బహుమతులు విద్యార్థులకు ఈరోజు జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో అందించడం జరిగింది.అదేవిధంగా గ్రామ బిజేపి సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి పది వేల రూపాయల సౌండ్ సిస్టం పాఠశాలకు బహుకరించడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరడం జరిగింది.తల్లిదండ్రుల సమావేశాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ,ఉపాధ్యాయులు వెంకటమ్మ,మరియు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్,మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించి,దాతలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారికి వెండి” మకర కుందనాలు” అందించిన దాత





**కొడిమ్యాల:జనవరి25(తెలుగు వెలుగు).** కొడిమ్యాల మండల కేంద్రంలోని నిర్మాణం జరుగుతున్న “శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి” దేవాలయమునకు కొడిమ్యాల గ్రామానికి చెందిన నాంపెల్లి అజయ్ బాబు-వీణ వీరి కుమారులు మణికంఠ, అఖిలేష్ ల కుటుంబం అజయ్ బాబు జన్మదినం సందర్భంగా స్వామి వారికి “వెండి మకర కుందనాలు” చేయించి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి వస్తూ రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం




**కొడిమ్యాల జనవరి25(తెలుగు వెలుగు).**కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులతో కలిసి జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని,జరగబోయే ఎన్నికల్లో విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ముందు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి,అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 25**నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని బల్కంచెల్కా తాండకి చెందిన జెమ్లి బాయి గారి కళ్యాణ లక్ష్మి చెక్కును శనివారం రోజున లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు రమేష్ చౌహాన్,రాధాకిషన్ సెట్, రఘుపతి రెడ్డి, ప్రవీణ్ గౌడ్, పండుగ కిష్టయ్య, సంగమేశ్వర్, శీను, తదితరు నాయకులు పాల్గొన్నారు

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 25**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తాసిల్దార్ గ్రౌండ్ లో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రేపు అనగా 26-1-2025 ఆదివారము రోజున నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సభా ప్రాంగణాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, ఎంఈఓ మన్మద్ కిషోర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్, వినోద్ పాటిల్, గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్,శ్రీకాంత్ రెడ్డి,శ్రీకాంత్ పిఎస్ సిఎస్ చైర్మెన్, సిద్ధారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పండరినాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి, తదితరులతో కలిసి పరిశీలించడం జరిగింది

## ఖేడ్ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకకు ఆహ్వానించిన - మాజీ శాసనసభ్యులు యం భూపాల్ రెడ్డి



**తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి జనవరి 25**
నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో "76వ గణతంత్ర దినోత్సవ" వేడుకలను పురస్కరించుకొని తేదీ: 26/01/2025 ఆదివారం రోజున ఉదయం 7:45 నిఎంలకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి కరకమలములచే జాతీయ పతాకావిష్కరణ గావించబడును ఈ కార్యక్రమానికి ఖేడ్ ప్రజా ప్రతినిధులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని వారు పత్రిక ప్రకటనలో తెలియజేసినారు

## గండ్రేడులో ఓటర్లతో ప్రతిజ్ఞ



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో**
జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని పెదపూడి మండలం గండ్రేడులో పెదపూడి మండల విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. శనివారం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించిన మండల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని,దీనిని ప్రతి ఓటరు వినియోగించుకోవాలన్నారు.

## సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించాలని ఎంపీ రఘునందన్ రావు గారిని కలిసిన బంజారా సేవాలాల్ సంగ్ నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ జనవరి 25**
మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు మాధవనేని రఘునందన్ రావు గారిని బంజారా సేవాలాల్ సాంగ్ మెదక్ జిల్లా నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వనైనది సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న 286వ జయంతి నీ సేలువుదినం ప్రకటించాలని త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశంలో ఫిబ్రవరి 15న సేలువదినం ప్రకటించాలని తన గళాన్ని పార్లమెంట్ లో విప్పాలని యావత్ భారత దేశంలో ఉన్నటువంటి 15 కోట్ల పే చిలకు మంది బంజారాల తరపున మీరు మాట్లాడి వారి ఆరాధ్య దైవం అయినటువంటి సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నా దేశవ్యాప్తంగా సెలవు దినం ప్రకటించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి విషయాన్ని వారు సానుకూలంగా స్పందించి పౌరా దేవి లో మహారాష్ట్ర సేవాలాల్ మహారాజ్ మందిరం భవాని మాతా మందిరం, రామారావు మహారాజ్ మందిరం సంకిమాత మందిరం జేతాబాయా మందిరాలకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 700 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చి ఆ మందిరాన్ని నిర్మించడం జరిగిందని వారు తెలిపారు కావున మా బంజారాల యొక్క మనోభావాలను గౌరవించి ఈ దేశం కోసం ధర్మం కోసం తన యావత్ జీవితాన్ని అర్పించిన గొప్ప మహానుభావుడు హిందూ ధర్మ రక్షణలో బంజారాలను చైతన్యపరిచి గొప్ప వ్యక్తి సేవలాల్ మహారాజ్ కావున వెంటనే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నీ సెలవు ప్రకటించాలని మనవి చేశారు ఇట్టి కార్యక్రమంలో రమేష్ నాయక్ ఫుల్ సింగ్ నాయక్ రాజు నాయక్ సుభాష్ జాదవ్ రెడ్యా నాయక్ మోహన్ నాయక్ శ్రీనివాస్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు

## సమన్వయంతో కేంద్రం, రాష్ట్రంలో ముందుకు సాగుతున్న ఎన్ డి ఏ



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చక్కటి సమన్వయంతో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మండలం రామవరంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షునిగా నియమితులైన పిక్కి నాగేంద్ర బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తన నియామకానికి ప్రధాన పాత్ర పోషించిన ఎమ్మెల్యే నల్లమిల్లిని పిక్కి నాగేంద్ర సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు నాగేంద్ర ను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గత అధ్యక్షులు బొమ్ముల దత్తు ఎంతో సమర్థవంతంగా పనిచేయడమే గాక జిల్లాలో ఒక ఎంపీ, ఎమ్మెల్యేని గెలిపించిన ఘనత ఆయనది అని కొనియాడారు.పార్టీ జిల్లా నూతన అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల సలహాలు, సూచనలతో తూర్పుగోదావరి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఎంఎస్ఆర్ కె రాజు,కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, సర్పంచులు గొల్లు హేమ తులసి (కుతుకులూరు),గిరడ గంగాభవాని(రామవరం), ఇంకా కార్యకర్తలు,ఎన్ డి ఏ నేతలు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా చిట్యాల గంగరాజం



**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని చల్ గల్ గ్రామం ఎమ్మార్పీఎస్ రూరల్ మండల అధ్యక్షుడు దాసరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందులో భాగంగా ఎమ్మార్పీఎస్ గ్రామ గ్రామాన్ని బలోపేతం చేయడం కోసం గ్రామ కమిటీ నియమించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు గ్రామ శాఖ అధ్యక్షునిగా చిట్యాల గంగరాజం ఉపాధ్యక్షులుగా సింగారపు రాకేష్,కోశాధికారులుగా ఇప్పల గంగాధర్,దాసరి మహేష్,ప్రధాన కార్యదర్శి గా సింగారపు గంగాధర్,సలహాదారులుగా చిట్యాల వేణు,చిట్యాల శేఖర్ ,బడుగు శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇప్పల తిరుపతి, ఇప్పల భూమయ్య,తడగొండ లక్ష్మణ్,చిట్యాల తిరుపతి, చిట్యాల వెంకన్న,దాసరి రమేష్,బడుగు తిరుపతి, ఇప్పల రాకేష్,తడగొండ మధు,తడగొండ భూమయ్య,బాలే లింగయ్య,యువకులు పాల్గొన్నారు.

## పర్ధన్ గూడా ఆదివాసీ బిడ్డ ఎర్మా శేఖర్ను గాయపరిచిన కుంటల మానేపల్లి యువకులు

**కొమరం భీమ్ జిల్లా, బెజ్జూర్ : జనవరి 25,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం లోని అందుగుల గూడా జీపీ లో గల పర్ధన్ గూడా లో పెద్దకర్మ కార్యక్రమం ఉండగా, వివిధ గ్రామాల బంధువులు వచ్చి ఉన్నారు. ఆ కార్యక్రమం జరుగుతుండగా నన్ను అనవస॑రంగా కుంటల మానేపల్లి గ్రామస్తులు ఒకేసారి వచ్చి నాపై దాడి చేసి గాయపరిచి,. కాళ్ళు చేతులు కట్టి కొట్టగా పండు ఊడి పోయిందని,కొట్టి చంపుతా మంటూ ట్రాక్టర్ తో వచ్చి భయభ్రాంతులకు గురిచేశారని, వీరి వల్ల ప్రాణహాని ఉందని బాధితుడు ఎర్మా శేఖర్ మీడియా కు తెలిపారు.ఇట్టి విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో గ్రామస్తులు సమాచారము అందించారు.ఎర్మా శేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు పోరశెట్టి లక్ష్మణ్, సాయి తేజా, చాకటి అశోక్, నైతం, రాజు, నైతం అరవిందు, ఐదుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు దానిని బాధ్యతగా భావించండి

### -తహసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు

**విజయనగరం జిల్లా మెంటాడ: జనవరి 25,** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలక పాత్ర అని, ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు దానిని బాధ్యతగా భావించాలని తాసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ శారద ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ స్థితిగతులను మార్చే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందని,18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఓటు అమూల్యమైనది ఓటు హక్కును సద్వినియం చేసుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షకుందాం అనే నినాదంతో విద్యార్థులలో చైతన్యాన్ని తీసుకొచ్చారు. అనంతరం మండల కార్యాలయం నుండి సంతొట వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంఘసంస్కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు సైతం ఓటు హక్కు తెచ్చి పెట్టింది బాబాసాహెబ్ అంబేద్కర్

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 25,** జనవరి 25 జాతీయ ఓటర్ల దినో త్సవం సందర్బంగా భారత దేశ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రజలం దరికి "సమతా సైనిక్ దళ్ " కొమురంభీం జిల్లా అధ్యక్షులు జాడి దిలీప్ కుమార్ శుభాకాంక్ష లుతెలిపారు. ఈ సందర్భంగా జాడీ దిలీప్ కుమార్ మాట్లాడుతూ మీ ఓటు హక్కు అనేది వజ్రయుధం లాంటిది. ఇది జగమెరిగిన సత్యం.ఈ వజ్రయుదాన్ని సాధించి పెట్టింది బాబాసాహెబ్ అంబేద్కర్.ఈ ఓటు హక్కు ను మీరు వినియోగించుకునే పద్ధతి లో ఈ దేశానికి ప్రజలు, ఓటరు లు ఈ దేశానికి యజమానులు.కాబట్టి మీ ఓటు హక్కు ను డబ్బులకు, మధ్యానికి అమ్ముకోకుండా, ఏలాంటి ప్రలోబలకు లోనవ్వకుండా మీ అమూల్యమైన, పవిత్రమైన ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి."మీరు వేసే ఓటు ద్వారా ఎన్నికైనటువంటి ప్రజాప్రతినిధులు, అనేక రకాల అవినీతికి, అక్రమాలకు పాల్పడుతూ ఈ దేశ సంపాదను కొల్లగొడుతూ,వాళ్ళ శ్రేయస్సు కోసం, స్వప్రయోజనం కోసం అమాయక ప్రజలను మోసం చేస్తూ, హింసిస్తు, బాధపెడుతూ,కొన్ని వేల, లక్షల, కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు.కానీ మనం, ఈ వ్యవస్థ ఏమి చేయలేకపోతున్నది. "మనం ఓటు వేసినందుకు వాళ్లు అనేక సౌకర్యాలు పొందుతున్నటువంటి పాలకులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, వారి చెంచాగాళ్ళు" ప్రజల చేత ఎన్నికైన తరువాత ప్రజలకు మేలు చేసేది పోయి ప్రజలను వేల కోట్లకు అప్పుల పాలు చేస్తున్నారు.కారణం...? మనం ముక్కకు, చుక్కకు, డబ్బుకు దాసోహమై అనేక ప్రలోబాలకు లోనై మనం మన వజ్రయుధం లాంటి ఓటు ను అమ్ముకుంటున్నాం కాబట్టి.. అవినీతిపరులు, నేర చరిత గల రౌడీలుసైతం రాజ్యమేళు తున్నారు. అందుకే నేటి యువత ఆలోచించాలి, నేడు వివిధ రాజకీయ పార్టీలు సైతం ఆహ్వానిస్తున్నాయి, యువత సామాజిక స్పృహ తో నడుంబిగించి రాజకీయాల్లో రాణించాలి.జ్యోతిబా పూలే, ఛత్రపతి శివాజీ, షాహు మహారాజ్, డా. బి ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తి తో వారి కళలను సాకారం చేయాలి.ఆనాడు భారత రాజ్యంగా నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ వారితో పోరాడి కుల, మత, వర్గ, వర్ణ విభేదాలకు తావు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కును కల్పించి, సమాన హక్కు, ఒక ఓటు, ఒక విలువ అని తెలిపారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అడ్వకేట్ విద్యాసాగర్

**చెన్నారావుపేట:25 జనవరి** సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్ శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ:1950 జనవరి 25న భారత్ ఎన్నికల సంఘం స్థాపించిన సందర్భంగా ప్రతి ఏడు జనవరి 25న 2011 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం భారతదేశంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన భారతదేశ పౌరులందరికీ కుల, మత, లింగ, పేద, ధనిక, ప్రాంత, వివక్షత తేడా లేకుండా ఓటు హక్కును కల్పిస్తూ ప్రజాస్వామ్య నిర్మాణంలో భాగస్వామ్యులను చేస్తుందని, నూతన ఓటర్లను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరిని ఓటింగ్ శాతం పెంచేలా ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు.అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్క ఓటరు ఎన్నికల్లో పాల్గొని 100% ఓటింగ్ చేసి మీ అభిప్రాయాలను ప్రభుత్వ నిర్మాణంలో వ్యక్తపరచాలని, ఒక్క ఓటు సైతం ఫలితాలను మార్చే సందర్భాలు ఉన్నాయని, ఓటుకు నోటు తీసుకొని ఓటు వేయడం ద్వారా ఎన్నుకున్న నాయకుడు అవినీతిపరుడై అవినీతి ప్రభుత్వంగా మారుస్తాడని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## "చెత్త నుండి సంపద" కేంద్రాలు పరిశీలించిన ఎంఎస్ఎన్ రెడ్డి





**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో** అనపర్తి, జనవరి 25 : అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కైకవోలు, గండ్రేడులో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను మండల విస్తరణాధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి సందర్శించారు.శనివారం ఎంఎస్ఎన్ రెడ్డి గృహాల నుండి ప్రతి రోజూ సేకరించిన చెత్తను వేర్వేరు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.అదే విధంగా మండలంలోని కుమారప్రియం పంచాయతీ పరిధిలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ఈవోపిఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి పరిశీలించి కార్యదర్శికి పలు సూచనలు చేయడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో పూర్తిస్థాయిలో వినియోగంలోకి ఫిబ్రవరి మొదటి వారంలోపు తీసుకురావాలని ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశించారు.

# ప్రతిఒక్కరు సైబర్ నేరాలు, అర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

### –సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్




**వరంగల్: 25 జనవరి :**వరంగల్ మహానగరం, సమ్మయ్యనగర్ లో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ , యు.బి.ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి, 57వ డివిజన్ కార్పొరేటర్ స్వరూప రాణి హాజం య్యారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సైబర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ:యువత, విద్యార్థులు, ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారనీ, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకో లేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగ ఉండాలి. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ,

పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని అన్నారు.అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడు తూ:అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్ర ఉమాదేవి, జ్యోతి, సరోజన, కల్పన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కో'ర్డినేటర్ ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ స్పందన, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి బ్రహ్మాస్త్రం-ప్రపంచ గతిని మార్చే ఆయుధం ఓటు

### –హెచ్ ఎం తేజావత్ జయ




**చెన్నారావుపేట: 25 జనవరి :**వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ.ఉదయ్ కుమార్, హంస రామకృష్ణల ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించి, పలు రకాల పోటీలను నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ: ఓటు అనే రెండక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉందని, ఓటు వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తిస్తుందని, వ్య వస్థ మార్పుకు నాంది పలుకుతుందన్నారు.కానీ ఓటు విలువ చాలా తక్కువ మందికి తెలుసని, భారత ప్రజాస్వామ్య పరిరక్ష ణకోసం 18 ఏళ్లు నిండిన వారంతా విధిగా ఓటు హక్కును పొంది, ఓటు వేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం 25 జనవరి 1950న ఏర్పడిందని, ఎన్నికల సంఘం ఏర్పడి అరవై సంవత్సరాల సంబరాలను పురస్కరించుకొని 2011 సంవత్సరం నుండి "ఓటరు దినోత్సవం"గా జరుపుకుంటున్నామని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ విద్యార్థులకు వివరించారు.కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష, ఆర్థిక భేద భావం లేకుండా దేశంలో నివసించే ప్రతి యువతి, యువకుడు ఓటు హక్కు పొందే అవకాశం భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 కల్పిస్తుందన్నారు. 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటు కల్పించడం, ఓటు సవరణ, ఓటు విలువ తెలియచేయడం, ఓటు ప్రాముఖ్యతను చెప్పేలా ఎన్నికల సంఘం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నదని, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఓటు విలువ తెలియజేయాలని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు హంస రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ, ఉదయ్ కుమార్, రామకృష్ణ, రాగి శశిధర్,

కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఎల్. మొగిలి, గజవెల్లి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, స్వప్న, ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి సంక్షేమ పథకాలు అందటమే కాంగ్రెస్ గ్రామ సభ లక్ష్యం

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




**వరంగల్ జిల్లా :ఆత్మకూర్ : జనవరి 25, :** సంఘం మండలం వెంకటాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పంపిణి కార్యక్రమం పై ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి. మాట్లాడుతూ,ప్రజలే పాలకులు ఇది ప్రజా పాలన, ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రావడం జరుగుతుందని,అదేవిధంగా రేషన్ కార్డు లేనివారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలుగా పథకం వర్తిస్తుందని వారు తెలిపారు. ప్రజా పాలనలో, కులగన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని సూచించారు.రైతు బంధు పేరుతో గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసీ ప్రజలకు అప్పు చూపడం జరిగిందని మండిపడ్డారు. రైతు పండించే పంటకు రైతు భరోసా వర్తిస్తుందని,గుట్టలు షెడ్లు, బీడు భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టు పనుల కోసం కమిషన్ల కోసం చేసిన అవినీతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని, 10 సంవత్సరాలు ఏమి చేయనివారు ఏ ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు అబద్దపు ప్రచారాలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని అన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

# నీట్ యూజీ రిజిస్ట్రేషన్‌కు అపార్ ఐడీ తప్పనిసరికాదు..

**హైదరాబాద్:** నీట్ యూజీ రిజిస్ట్రేషన్‌కు అపార్ ఐడీ తప్పనిసరికాదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ స్పష్టం చేసింది. విద్యార్థులు తమ వద్ద ఉన్న ఇతర వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గతంలో నీట్ యూజీ మార్గదర్శకాలను విడుదల చేసిన ఎన్‌టీఏ.. దరఖాస్తులో అపార్ ఐడీ ఆధార్ కార్డ్ అవసరం అని పేర్కొంది. నీట్ పరీక్ష ప్రక్రియలో ధ్రువీకరణ, రిజిస్ట్రేషన్ పద్ధతులను సులభతరం చేయడానికి, విశ్వసనీయతను పెంచడానికి ఆధార్, అపార్ ఐడీని ఉపయోగిస్తున్నట్లు తెలిపింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించే ముందు వారి తయారు చేసి, ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని ఏజెన్సీ తెలిపింది. దీనిపై విద్యార్థుల్లో గందరగోళం నెలకొనడంతో పరీక్ష నిర్వహణ సంస్థ తాజాగా స్పష్టత నిచ్చింది.

అపార్ ఐడీ అంటే..అపార్.. ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ. ఇది విద్యార్థుల గుర్తింపు కోసం రూపొందించిన ప్రత్యేక వ్యవస్థ. 'వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడీ' కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దీనిని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఇందులో విద్యార్థుల పూర్తి రికార్డులు నమోదు చేస్తారు.





# మహిళలకు ఉచితాలు.. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు కుదేలు : ఎస్బీఐ తాజా నివేదిక




**హైదరాబాద్:** ఎన్నికల్లో ఓట్ల కోసం రాజకీయ పార్టీలు ఉచితాల పేరుతో వివిధ హామీలు గుప్పిస్తుండటాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తప్పుపట్టింది. ఇలా ఉచిత పథకాలు ప్రకటిస్తూ పోతే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు తీవ్ర నష్టాలను చవిచూస్తాయని పేర్కొంది. ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ తరహా ఉచిత పథకాలు అమలులో ఉన్నాయని, ఇలాంటి ఉచిత పథకాలతో రాష్ట్రాలు ఆర్థికంగా కుదేలవుతాయని ఎస్బీఐ అభిప్రాయపడింది.మహిళా సంక్షేమం పేరుతో వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాల సునామీ ఆయా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తుందని ఎస్‌బీఐ హెచ్చరించింది. ఓట్ల కోసం, ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందే ఉద్దేశంతోనే ఈ తరహా పథకాలను కొన్ని పార్టీలు ప్రకటిస్తున్నాయని తన నివేదికలో పేర్కొంది. ఈ తరహా ఉచిత పథకాల వ్యయం దేశంలోని 8 రాష్ట్రాల్లో దాదాపు రూ.1.5 లక్షల కోట్లను దాటిందని తెలిపింది. ఆయా రాష్ట్రాలు ఆర్జిస్తున్న వార్షిక ఆదాయంలో ఈ పథకాల వ్యయం 3 నుంచి 11 శాతానికి సమానంగా ఉందని పేర్కొంది.ఒడిశా లాంటి రాష్ట్రాలు ఈ తరహా పథకాల వ్యయాలను పూడ్చుకునేందుకు పన్నేతర ఆదాయాలను పెంచుకొని, అప్పులను తగ్గించుకున్నాయని ఎస్బీఐ తెలిపింది. ఈవిధంగా ప్రణాళిక రచించుకోని కొన్ని రాష్ట్రాలు ఆర్థిక సవాళ్లను అధిగమిస్తున్నాయని పేర్కొంది. మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన నగదు బదిలీ పథకాలకు నిధులను కేటాయించగల సామర్థ్యం దేశంలోని కొన్ని రాష్ట్రాలకు ఉందని, అందుకు ఒడిశాను ఉదాహరణగా తీసుకోవచ్చని వెల్లడించింది. ఒడిశాకు పన్నేతర ఆదాయాలు గణనీయంగా వస్తున్నాయని, దాంతో ఆ రాష్ట్రం కొత్తగా అప్పులు చేయడం లేదని నివేదికలో పేర్కొంది.రాష్ట్రాల్లో..కర్ణాటక రాష్ట్రంలో గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి కుటుంబంలో ఒక మహిళకు నెలకు రూ.2,000 అందిస్తున్నారు. ఇందుకోసం ఏడాదికి రూ.28,608 కోట్లు కేటాయిస్తున్నారు. ఇది ఆ రాష్ట్ర రెవెన్యూ రాబడుల్లో 11 శాతానికి సమానం. పశ్చిమబెంగాల్‌లో లక్ష్మీర్ భండార్ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు నెలకు రూ.1,000 చొప్పున అందిస్తున్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవం.. జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




**న్యూఢిల్లీ,**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రపతి 'నా ప్రియమైన దేశప్రజలారా, నమస్కారం! గణతంత్ర దినోత్సవం సందర్భంగా, మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు' అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని పురాతన నాగరికతల్లో భారత్ ఒకటన్నారు. జ్ఞానానికి మూలంగా భారత్ పరిగణించబడిందని.. కానీ చీకటి కాలాన్ని గడపాల్సి వచ్చిందన్నారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని పేర్కొన్నారు.భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామని, వెలుగులోకి రాని మరికొందర ధైర్యవంతులను సైతం స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను మార్చుకున్నామని, ఈ ఏడాది కొత్త చట్టాలను రూపొందించి అమల్లోకి తెచ్చామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, మన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించేందుకు, నూతన శక్తిని నింపేందుకు సాంస్కృతిక రంగంలో ఎన్నో ప్రోత్సాహకర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో భారతదేశపు మొట్టమొదటి పురావస్తు ప్రయోగాత్మక మ్యూజియం పూర్తి కాబోతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇస్రో సాధించిన విజయాలు, క్రీడాకారుల ప్రదర్శనను రాష్ట్రపతి ప్రశంసించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇటీవలి సంవత్సరాలలో అంతరిక్ష శాస్త్ర రంగంలో గొప్ప విజయాలు సాధించిందన్నారు. లక్ష్యాల దిశగా మన నిజమైన ప్రయాణం సాగుతుందన్నారు. ఇక భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ సరిహద్దులను పరిరక్షిస్తున్న సైనికులతో పాటు సరిహద్దుల్లో దేశాన్ని సురక్షితంగా ఉంచుతున్న పోలీసులు, పారామిలటరీ బలగాలను అభినందించారు.

# విజయసాయి రెడ్డికి గొడ్డలి కలలోకి వచ్చిందేమో.. రాజీనామాపై వంగలపూడి అనిత సెటైర్లు




**అమరావతి :**విజయసాయిరెడ్డి రాజీనామాపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత సెటైర్లు వేశారు. విజయసాయి రెడ్డికి గొడ్డలి కలలోకి వచ్చిందేమో.. అందుకే భయపడి రాజీనామా చేసి ఉండొచ్చని విమర్శించారు. రాజకీయాల్లో ఉన్నా లేకపోయినా చేసిన తప్పునకు శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు.విశాఖ జువైనల్ హోమ్‌ను శనివారం నాడు వంగలపూడి అనిత పరిశీలించారు. పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదేనని.. దీన్ని ఎవరో గుర్తుచేయాల్సిన అవసరం లేదని అన్నారు. వైసీపీ ట్విట్టర్ (ఎక్స్)లో చేసిన పోస్టుల్లో 80 శాతం అవాస్తవాలే అని పేర్కొన్నారు. గత ఐదేళ్లు అబద్ధాలతో గడిపేశారని.. ఇప్పుడు కూడా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని.. తప్పు చేసిన వాళ్లకు కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు.ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ దావోస్ పర్యటనకు వెళ్లి.. రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేదని వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలపైనా వంగలపూడి అనిత స్పందించారు. గత ఐదేళ్లలో దావోస్‌లో నాలుగుసార్లు సమ్మిట్ జరిగితే ఒక్కసారి మాత్రమే వెళ్లొచ్చారని జగన్‌ను విమర్శించారు. తిరునాళ్లలో తప్పిపోయిన పిల్లాడిలా బిత్తర చూపులు చూస్తూ.. ఇట్స్ లెంగ్త్ క్వశ్చన్ అని అన్నారని చెప్పారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది కాబట్టే.. పెట్టుబడులు రావడం లేదని మాజీ మంత్రి రోజా చేసిన విమర్శలపైనా ఆమె స్పందించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తే.. వైసీపీ వాళ్లు ఈ 7 నెలల్లో రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఉండేది కాదని అన్నారు.

# ఇంటర్ ఇంగ్లిష్‌లో ఏఐ




**హైదరాబాద్ :** ఇంగ్లిష్ సబ్జెక్టులోనూ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అంతర్భాగం కాబోతున్నది. అయితే ఏఐకి సంబంధించిన పరిచయం మాత్రమే ఇంటర్ పాఠ్యాంశంగా ఉంటుంది. విద్యార్థులకు ఆయా అంశంపై ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రవేశపెట్టాలని ఇంటర్‌బోర్డు నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఇంటర్ ఫిజిక్స్ సబ్జెక్టులో ఏఐని ప్రవేశపెట్టాలని అధికారులు భావించారు. ఫిజిక్స్‌లో అయితే కేవలం సైన్స్ విద్యార్థుల వరకే పరిమితం కావాల్సి ఉంటుందన్న విరమించుకున్నారు.

## స్కూటీపై వెళ్తున్న విద్యార్థినులు.. వారిపై బోల్తాపడిన రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ




**ముంబై:** ఇద్దరు విద్యార్థినులు స్కూటీపై వెళు న్నారు. వేగంగా వచ్చిన రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ ఒక మలుపు వద్ద అదుపుతప్పింది. అక్కడ ఆగి ఉన్న విద్యార్థినుల స్కూటీపై ఆ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆ ఇద్దరు యువతులు మరణించారు. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం పింప్రి చించ్‌వాడ్‌లోని ప్రైవేట్ కాలేజీలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు స్కూటీపై వెళ్తున్నారు. అయితే హింజావాడి నుంచి మహలుంగేకు వెళ్తున్న రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ వేగంగా దూసుకువచ్చింది. హింజావాడి-మాన్ రోడ్డులోని మలుపులో ఆ వాహనాన్ని గమనించిన విద్యార్థిని స్కూటీని పక్కకు తిప్పేందుకు ప్రయత్నించింది. అయితే మలుపులో అదుపుతప్పిన ఆ లారీ ఆ స్కూటీపై బోల్తాపడింది. ఈ నేపథ్యంలో స్కూటీపై ఉన్న ఆ యువతులు రెడీ మిక్స్ కాంక్రీట్ లారీ కింద నలిగి అక్కడికక్కడే మరణించారు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

క్రేన్‌ను రప్పించి బోల్తాపడిన కాంక్రీట్ లారీని పైకిలేపారు. దాని కింద నలిగి మరణించిన విద్యార్థినుల మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరోవైపు మృతులను 21 ఏళ్ల ప్రాంజలి యాదవ్, 22 ఏళ్ల ఆశ్లేషా గవాండేగా పోలీసులు గుర్తించారు. వారిద్దరూ ప్రైవేట్ కాలేజీలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీసీఏ) చివరి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## యూజ్డ్ కార్లలోనే మారుతి స్విఫ్ట్‌దే హవా..!

**ఉత్తరప్రదేశ్ :**కరోనా మహమ్మారి తర్వాత అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు కొత్త కార్లు కొనుగోలు చేస్తే, ఆ అవకాశం లేని వారు యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నారు. 2024 యూజ్డ్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి స్విఫ్ట్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మెట్రోపాలిటన్ నగరాలు, నాన్ మెట్రో నగరాల పరిధిలో అత్యధికంగా 'స్విఫ్ట్ కారుకు డిమాండ్ ఎక్కువగా ఉందని కార్స్24ఎస్ 'గేర్ ఆఫ్ గ్రోత్: 2024 ఇండియన్ యూజ్డ్ కార్ల మార్కెట్ నివేదిక'పేర్కొంది.మారుతి సుజుకి స్విఫ్ట్ తర్వాత హ్యుండాయ్ శాంట్రో , టాటా టియాగో ఎన్ఆర్‌జీ , మారుతి సుజుకి వ్యాగన్-ఆర్ తదితర యూజ్డ్ కార్లకు గిరాకీ బాగానే ఉంది. 2023లో 46 లక్షల యూనిట్లు అమ్ముడైన యూజ్డ్ కార్ల మార్కెట్ 2030కల్లా 10.8 మిలియన్ యూనిట్లకు చేరుతుంది.యూజ్డ్ కార్ల మార్కెట్‌లో 2024లో మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ టాప్‌లో నిలిచాయి. 2023తో పోలిస్తే గతేడాది కార్ల సేల్స్ ఐదు రెట్లు పెరిగాయి. 2023లో మాదిరిగానే 2024లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు గణనీయంగానే అమ్ముడయ్యాయి. గతేడాది మొత్తం యూజ్డ్ కార్ల విక్రయంలో ఎస్‌యూవీల వాటా 16.7 శాతంగా ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు ఫేవరెట్లుగానే ఉన్నాయి. యూజ్డ్ కార్ల విక్రయాల్లో మహారాష్ట్ర 16.4శాతం, ఉత్తరప్రదేశ్ 11.7శాతం, ఢిల్లీ 13.8 శాతం వాటా కలిగి ఉన్నాయి. కొత్త కార్ల విక్రయాలు, యూజ్డ్ కార్ల విక్రయాలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. సగటున కొత్త కార్ల విక్రయాలు 32శాతం వృద్ధి చెందితే, యూజ్డ్ కార్ల సేల్స్ 24 శాతంగా ఉన్నాయి. ధరలు పెరుగుతున్నా, కొనుగోలుదారులు తమ బడ్జెట్‌లోనే యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నా క్వాలిటీతో రాజీ పడటం లేదని ఆ నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి తర్వాత షేర్డ్ ట్రాన్స్‌పోర్ట్‌తో పోలిస్తే సేఫ్టీ, సౌకర్యం కోసం పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్న వారు 12 శాతం మంది ఉంటారని ఆ నివేదిక సారాంశం.




## మహారాష్ట్రలో పెరిగిన ఆర్టీసీ బస్సు ఛార్జీలు.. ఆటో, క్యాబ్ రేట్లు కూడా పెంపు



**ముంబై:** ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి వచ్చిన మహారాష్ట్రలో బస్సులు, ఆటోలు, క్యాబ్ ఛార్జీలను పెంచారు. మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎంఎస్ఆర్టీసీ) నడుపుతున్న బస్సుల ఛార్జీలు 14.95 శాతం మేర పెరి గాయి. హైక్ కమిటీ ప్రతిపాదించిన బస్సు ఛా ర్జీల పెంపును ఆ రాష్ట్ర ఆర్టీసీ శుక్రవారం ఆమో దించింది. దీంతో శనివారం నుంచి కొత్త ఛార్జీ లు అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో పెరిగిన ఛార్జీలపై ఆర్టీసీ బస్సు ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారు.కాగా, ఆటోలు, క్యాబ్స్ బేస్ ఛార్జీలు కూడా రూ.3కు పెంచారు. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఎంఎంఆర్టీఏ) దీనిని ఆమోదించింది. దీంతో ఆటో బేస్ రేట్లు రూ.23 నుంచి రూ.26కు, టాక్సీ బేస్ ఛార్జీలు రూ.28 నుంచి రూ.31కు పెరిగాయి. అలాగే బ్లూ అండ్ సిల్వర్ ఏసీ కూల్ క్యాబ్ ఛార్జీలను కూడా రూ.8కు పెంచారు. దీంతో తొలి 1.5 కిలోమీటర్ల వరకు ప్రస్తుతం రూ.40 ఉండగా కొత్త ఛార్జీ మేరకు పెరిగింది.

## విశాఖలో విషాదం..ఇద్దరు కూతుళ్లతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం

**అమరావతి :** విశాఖలో విషాదం చోటు చేసుకుంది. భర్తతో గొడవ కారణంగా ఇద్దరు కూతుళ్లతో కలిసి భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విశాఖలోని చిట్టివలసలో నివాసముంటున్న భార్యభర్తల మధ్య శనివారం గొడవ జరిగింది . తీవ్ర మనస్తాపానికి గురైన భార్య మాధవి తన ఇద్దరు కూతుళ్లకు పురుగుల మందు తాగించి తాను తాగింది.తీవ్ర అస్వస్థతకు గురైన వీరిని ఆసుపత్రికి తరలించగా మాధవి(25), కుమార్తె రితిక్ష(2) మృతి చెందారు. మరో కుమార్తె ఇషిత(5) ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది . స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.



## ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు కేంద్రం అవార్డులు




**హైదరాబాద్ :**ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు కేంద్రం పతకాలు ప్రకటించింది. రిపబ్లిక్ డే సందర్భంగా పతకాలు కేంద్ర ప్రభు త్వం అవార్డులు అందించనున్నది. హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ అదనపు సీవీ విక్రమ్‌సింగ్, ఎస్పీ మాణిక్యరాజ్‌కు ప్రెసిడెంట్ మెడల్స్‌ను కేంద్రం ప్రకటించింది. మరో 12 మందికి విశిష్ట సేవా పతకాలు ప్రకటించింది. ఐజీ కార్తికేయ, ఎస్పీలు ముత్యంరెడ్డి, రామ్‌కుమార్, ఫజ్లుర్, డీఏ స్పీలు వెంకటరమణ, వేణుగోపాల్, ఏఎస్ఐలు రణ్‌వీర్‌సింగ్, ఠాకూర్, జోసెఫ్, మొయి నుల్లాఖాన్, సీఐ నిరంజన్‌రెడ్డి, కానిస్టేబుల్ ఎంపిక చేసింది.

## మమతా కులకర్ణికి మహామండలేశ్వర్ హోదా ఎలా ఇస్తారు..? ప్రశ్నలు లేవనెత్తిన హేమాంగి సఖి..!

**ఉత్తరప్రదేశ్ :** అలనాటి అందాల తార మమతా కులకర్ణి సన్యాసం తీసుకున్న విషయం తెలిసిందే. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో శుక్రవారం సన్యాస దీక్షను స్వీకరించారు. కాషాయ వస్త్రాలు, నుదుటిపై తిలకం, కాంతి మాల ధరించి మమతా కులకర్ణి కొత్త లుక్‌లో కనిపించారు. మహామండలేశ్వర్‌గా పట్టాభిషేక సమయంలో మమతా కులకర్ణి చాలా ఎమోషనల్‌గా కనిపించారు. ఆమె మహాదేవుడు, మహాకాళి ఆజ్ఞ మేరకు సన్యాసం స్వీకరించినట్లు తెలిపారు. ఇకపై ఆమెను శ్రీమాయి మమతానంద్ గిరిగా పేరును ప్రకటించారు. కిన్నార్ అఖారా (ఆశ్రమం)లో ఆచార్య మహామండలేశ్వర్ లక్ష్మీనారాయణ త్రిపాఠి సమక్షంలో మమతా కులకర్ణి సన్యాసిగా దీక్ష తీసుకున్నారు.అయితే, మమతా కులకర్ణిని మహామండలేశ్వర్‌గా నియమించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కిన్నార్ అఖారాలో మమతను చేరుకోవడంపై ట్రాన్స్‌జెండర్, జగద్గురు కిన్నార్ మహామండలేశ్వర్ హేమాంగి సఖి ప్రశ్నలు లేవనెత్తారు. మమతా కులకర్ణి గత వివాదాలతో పాటు మహామండలేశ్వర్‌గా



నియమించడంపై ప్రశ్నలు సంధించారు. మమతా కులకర్ణి పబ్లిసిటీ కోసమే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. ఆమె గతమంతా అందరికీ తెలుసునన్నారు. డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్లి వచ్చారని గుర్తు చేశారు. చాలాకాలం తర్వాత ఆమె భారత్‌కు రావడం.. మహాకుంభ మేళాలో పాల్గొనడం, సన్యాసిగా ఎందుకు మారిందో తెలియాలని.. ఈ విషయంపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని హిమాంగి డిమాండ్ చేశారు. ఆమెకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇచ్చారని.. సనాతన ధర్మానికి ఏం చెప్పాలనుకుంటున్నారని హేమాంగి సఖి ప్రశ్నించారు.మమతా కులకర్ణికి అర్హత లేదని.. ఆమెను ఎందుకు ఆ హోదా ఎందుకు ఇచ్చారని.. ఇది అనైతిక చర్య అంటూ మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. మమతా కులకర్ణి 90వ దశకంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 1991లో నాన్నరల్ తమిళ సినిమాతో సినీరంగ ప్రవేశం చేసింది. ఆ తర్వాత హిందీ, కన్నడ, తెలుగు, బెంగాలీ, మలయాళ సినిమాల్లోనూ నటించింది. ఇదిలా ఉండగా.. 2016లో రూ.2వేలకోట్ల డ్రగ్స్ కేసులో ఇరుక్కుంది. చాలా సంవత్సరాల పాటు గడిచిన కేసులో మమతా కులకర్ణికి గతేడాది ఆగస్టులో బాంబే హైకోర్టు ఊరట కల్పించింది. 2016లో కెన్యాలోని అంతర్జాతీయ డ్రగ్ రింగ్‌లో జరిగిన సమావేశానికి కులకర్ణి తన భాగస్వామి విక్కీ గోస్వామి, ఇతర సహ నిందితులతో కలిసి హాజరయ్యారని ఆరోపణలున్నాయి. ఈ కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. సుదీర్ఘంగా విచారించిన కోర్టు క్లీన్ చీట్ ఇచ్చింది.


## ఆర్థిక మంత్రి జాన్ మథాయి రాజీనామాకు దారి తీసిన కేంద్ర బడ్జెట్ లీక్.. నార్త్ బ్లాక్‌లో బడ్జెట్ ముద్రణ ఎప్పటినుంచంటే..?!



**హైదరాబాద్ :**వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధం అయ్యారు. శుక్రవారం సంప్రదాయం ప్రకారం హల్వా వేడుకలో పాల్గొని ఆర్థికశాఖ అధికారులకు హల్వా పేరుపేరున పంపిణీ చేశారు. హల్వా వేడుకతో నార్త్‌బ్లాక్‌లో గల బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో బడ్జెట్ ముద్రిస్తారు. బడ్జెట్‌ను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే వరకూ బడ్జెట్ తయారీలో నిమగ్నమైన అధికారులు, సిబ్బంది నార్త్‌బ్లాక్‌లోనే ఉంటారు. నార్త్ బ్లాక్‌లో గల ప్రభుత్వ ప్రెస్.. ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్య ఉంటుంది. నార్త్‌బ్లాక్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లోనే అన్ని వేళ్లలో బడ్జెట్ ముద్రణ జరుగలేదు. ఎందుకిలా జరిగిందో తెలుసుకుందామా..?!భారత్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత 1950లో మింట్‌రోడ్‌లోని రాష్ట్రపతి భవన్‌లో ప్రెస్ ఉండేది. అదే ఏడాది రాష్ట్రపతి భవన్ ప్రెస్ నుంచి కేంద్ర బడ్జెట్ లీక్ అయ్యింది. అప్పటి వరకూ కొన్నేండ్లుగా రాష్ట్రపతి భవన్ ప్రెస్‌లోనే బడ్జెట్ ప్రింటయినా రహస్య గోప్యత ఉల్లంఘన జరుగలేదు. 1950లో బడ్జెట్ లీక్ అయిన తర్వాత దేశానికి అత్యంత ముఖ్యమైన బడ్జెట్ పత్రాలు మరింత సురక్షిత ప్రదేశంలో ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ పత్రాలు లీక్ కావడంతో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయి శక్తిమంతుల ప్రయోజనాలు కాపాడుతున్నారని విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. ప్రణాళికా సంఘానికి నిరసనగా జాన్ మథాయి తన పదవికి రాజీనామా చేశారు. 1980లో బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌ను నార్త్ బ్లాక్‌లోని ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్యకు మార్చారు.కేంద్ర బడ్జెట్ తయారీ అత్యంత సురక్షితం, గోప్యంగా సాగేది. ఈ సెక్యూరిటీని మరింత పెంచారు. బడ్జెట్ ప్రింటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి 'లాక్-ఇన్- పీరియడ్' అమల్లోకి వస్తుంది. అంటే ఆర్థికశాఖ అధికారులు, సిబ్బంది నార్త్ బ్లాక్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఉండిపోతారు. వారికి బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండవు. ఫోన్లను కూడా లోపలికి అనుమతించరు. పార్లమెంట్‌కు కేంద్ర బడ్జెట్ బయటకు వస్తారు.

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం మల్లికార్జున క్షేత్రంలో ముమ్మర ఏర్పాట్లు..!


**శ్రీశైలం :** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం ముమ్మర ఏర్పాటు చేస్తున్నది. ఇందులో భాగంగా ఈవో శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో కలిసి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్ల కౌంటర్లను వేర్వేరు చోట్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాంతో కౌంటర్ల వద్ద క్యూలైన్లు సజావుగా నిర్వహించవచ్చన్నారు. ఉచిత దర్శనం క్యూలైన్లను రథశాల వద్ద నుంచి ప్రారంభించాలని.. అదనంగా క్యూలైన్లను సైతం ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధులకు, దివ్యాంగులకు, చంటిబిడ్డ తల్లులకు ప్రత్యేక క్యూలైన్లు ఉండాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక క్యూలైనును ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయం ఎదుట నుంచి ప్రారంభించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం విరాళా సేకరణ వద్ద వీల్‌చైర్స్‌ను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలన్నారు. క్యూలైన్లలో తొక్కిసలాట జరుగకుండా తగిన స్థాయిలో సెక్యూరిటీ సిబ్బందితో పాటు శివసేవకులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో



నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించిన తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాల్లో వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేసిన అత్యవసర గేట్లు సజావుగా పని చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని.. వాటిని సులభంగా గుర్తించేందుకు ఎర్ర రంగు వేయాలన్నారు.16 కంపార్ట్‌మెంట్ల ద్వారా ఉచిత దర్శనాలు


మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో క్యూ కాంప్లెక్స్‌లో మొత్తం 16 కంపార్ట్‌మెంట్ల ద్వారా ఉచిత దర్శనాలకు అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే ఐదు కంపార్ట్‌మెంట్ల ద్వారా శీఘ్ర దర్శనాలు, మిగతా రెండు కాంపార్ట్‌మెంట్ల ద్వారా భక్తులను అతిశీఘ్ర దర్శనాలకు అనుమతించనున్నట్లు తెలిపారు. క్యూకాంప్లెక్స్‌లో నిరంతరం అల్పాహారం, మంచినీరు, బిస్కెట్స్ అందజేయాలని చెప్పారు. మంచినీటి కుళాయిలు, వాష్‌బేషిన్ అన్నీ అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని వాటర్ పాయింట్లకు నిరంతరం నీటి సరఫరా జరగాలని చెప్పారు.సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..భక్తులు క్యూలైన్లను గుర్తించేందుకు వీలుగా అవసరమైన మేరకు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూ కాంప్లెక్స్‌లో శౌచాలయాల్లో శుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈవో వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు మురళీబాలకృష్ణ, నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీశైలప్రభ సంపాదకుడు సీ అనిల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీ చంద్రశేఖరశాస్త్రి, సెక్యూరిటీ పర్యవేక్షకులు మధుసూదనరెడ్డి, క్యూలైన్స్ విభాగం పర్యవేక్షకులు హిమబిందు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ హత్యకేసులో పురోగతి.. కొద్ది గంటల్లోనే డీఎన్ఏ రిపోర్టు!



**హైదరాబాద్ :**హైదరాబాద్ మీర్‌పేట్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. క్లూస్ టీమ్ ఇచ్చిన ఆధారాల ఆధారంగా వెంకట మాధవిని భర్త గురుమూర్తే హత్య చేసినట్లుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. దీంతో మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చారు. అతనిపై బీఎన్ఎస్ సెక్షన్ 101 కింద కేసు నమోదు చేశారు.గురుమూర్తి హత్య చేసిన ట్లుగా సాక్ష్యాధారాలతో నిరూపించేందుకు ఘటనాస్థలిలో దొరి కన టిష్యూ, వెంట్రుకలు, రక్తపు మరకలకు సంబంధించిన ఆధారాలను ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. అలాగే డీఎన్ఏ మ్యాచింగ్ కోసం మాధవి పిల్లలు, తల్లి నుంచి సేకరించిన శాంపిల్స్‌ను కూడా ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. ఎఫ్ఎస్ఎల్ నుంచి నివేదిక వచ్చిన తర్వాత గురుమూర్తిపై చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన మీర్‌పేట్‌లోని దారుణ ఘటనలో భార్యను ముక్కలు చేసి ఉడికించడానికి పొటాషియం హైడ్రాక్సైడ్‌ను వాడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాత్‌రూంలో కూర్చొని శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికేశాడని ఒక అంచనాకు వచ్చారు. ఈ నెల 18న మీర్‌పేట్ ఠాణా పరిధిలోని వెంకటేశ్వరకాలనీలో నివాసముండే పుట్ట వెంకట మాధవి మిస్సింగ్‌పై కేసు నమోదు అయ్యింది.ఈ కేసు దర్యాప్తులో ఆమె భర్తే అతి కిరాతకంగా ఆమెను చంపి, శరీరాన్ని ముక్కలు చేసి వేడి నీటలో ఉడికించి, బొక్కలు పొడి చేసి బాత్‌రూమ్ ఫ్లష్ ద్వారా డ్రైనేజీలోకి పంపించాడని వెల్లడైంది. ఈ ఘటనపై నిందితుడు గురుమూర్తి పోలీసులకు రోజుకో మాట చెబుతూ ఆధారాలు చిక్కకుండా ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో సాంకేతిక పరమైన ఆధారాలు సేకరించేందుకు హైదరాబాద్ క్లూస్ టీమ్ హెడ్, సైంటిస్ట్ వెంకన్న బృందం సహకారం అందిస్తున్నది. బ్లూ రే టెక్నాలజీతో గురుమూర్తి ఇంట్లో నుంచి సేకరించిన ఆధారాలను మీర్‌పేట పోలీసులు విశ్లేషించారు. సాంకేతిక పరమైన ఆధారాలు, 14వ తేదీ రాత్రి నుంచి 16వ తేదీ రాత్రి వరకు నిందితుడు గురుమూర్తి సెల్‌ఫోన్ సిగ్నల్స్, కాల్స్‌తో పాటు సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను సేకరించారు. సాంకేతికపరంగా సేకరించిన అంశాలు, నిందితుడు గురుమూర్తి చెప్పిన అంశాలను విశ్లేషించి.. మాధవిని గురుమూర్తి హత్య చేసి, ఆమె మృతదేహాన్ని దొరక్కకుండా నిందితుడు ప్లాన్ చేసినట్లు ఒక నిర్ధారణకు వచ్చారు. హత్య కేసుగా మార్చిన తరువాత మరో సారి గురుమూర్తి ఇంట్లో సీన్ రికన్‌స్ట్రక్షన్ చేసి హత్య కేసులో పకడ్బందీ ఆధారాలను సేకరించి నిందితుడిని పోలీసులు అరెస్టు చేసే అవకాశాలున్నాయి.బాత్‌రూమ్‌నే అడ్డాగా చేశాడు..గురుమూర్తి తన భార్యతో గొడవ పడి ఆమెను హత్య చేశాడు. హత్య తరువాత ఆమె మృతదేహం కన్పించకుండా చేస్తే తనను ఎవరూ పట్టుకోరనే భావనలో ఉన్నాడు. దీంతో తన ఇంట్లో ఉన్న కత్తులతోనే మృతదేహాన్ని ముక్కలుగా చేశాడు. మొదట చేతులు, ఆ తరువాత రెండు కాళ్లు నరికి వాటిని రెండు భాగాలుగా చేసి బకెట్లో వేశాడు. హీటర్‌ను ఆన్ చేసి ఆ వేడి నీటిలో వాటిని ఉడికించాడు. మాంసం, బొక్కలు వేరుగా అయ్యేందుకు త్వరగా ఉడికేలా పొటాషియం హైడ్రాక్సైడ్‌ను కూడా వాడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాత్‌రూమ్‌లోనే శరీరాన్ని ముక్కలు ముక్కలుగా చేశాడు. బాత్‌రూమ్ బయట పెయింట్ కోసం ఉపయోగించే 25 లీటర్ల డబ్బాలో హీటర్ వేసి అందులో నీటని వేడి చేసినట్లు ఆధారాలు సేకరించారు. ముక్కలు మొత్తం మెత్తగా చేసి వాటిని టాయిలెట్‌లో వేసి ఫ్లష్ చేశాడు.అనంతరం బొక్కలను ఫంక్షన్ హాల్‌లో వంటలు చేసేందుకు ఉపయోగించే పెద్ద స్టౌపై కాల్చాడు. కాల్చిన బొక్కలను రోకలిపై వేసి దంచి, ఆ తరువాత వాటిని పొడి చేసి టాయిలెట్ ద్వారా డ్రైనేజీలోకి పంపించినట్లు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు.

# విజయసాయిరెడ్డి ఎంపీ సీటు ఆయనకే ఫిక్స్



**అమరావతి :** రాజ్యసభ ఎంపీలను అసెంబ్లీ ఎమ్మెల్యేలు ఓటు వేసి గెలిపిస్తారు. ఆ సంఖ్యాబలం చూస్తే ప్రతీ సీటూ కూటమికే దక్కుతుంది.రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వైసీపీ సీనియర్ నేత వి విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన ఇంకా మూడున్నర ఏళ్ళ పాటు ఆ పదవిలో కొనసాగవచ్చు. ఆయన పదవీ కాలం 2028 జూన్ 21 దాకా ఉంది. ఇదిలా ఉంటే ఏపీలో వైసీపీ నుంచి వైసీపీ తరఫున రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యులలో ఆయన నాలుగో వారు.రాజ్యసభ ఎంపీలను అసెంబ్లీ ఎమ్మెల్యేలు ఓటు వేసి గెలిపిస్తారు. ఆ సంఖ్యాబలం చూస్తే ప్రతీ సీటూ కూటమికే దక్కుతుంది. మరి విజయసాయిరెడ్డి సీటు కూటమిలో ఏ పార్టీకి దక్కుతుంది అన్నది కూడా ఇక్కడ కీలకమైన చర్చగా ఉంది. కూటమిలో పెద్దన్నగా టీడీపీ ఉంది. ఆ తరువాత జనసేన బీజేపీ ఉన్నాయి. మరి ఈ మూడు పార్టీలలో ఎవరికి అంటే కచ్చితంగా బీజేపీకే ఈ సీటు వెళ్తుంది అని అంటున్నారు. ఏపీలో చూస్తే బీజేపీకి కేవలం ఎనిమిది మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కానీ జాతీయ స్థాయిలో అధికారంలో ఉండడంతో పాటు బీజేపీకి ఉన్న రాజకీయ పట్టు వల్ల ఆ పార్టీకి సీటు దక్కడం ఖాయమే అని అంటున్నారు.ఇక చూస్తే బీజేపీలో ఎవరికి అన్నది మరో చర్చ. అయితే బీజేపీ నుంచి ఇప్పటికే ఒక రాజ్యసభ సీటు ఏపీ కోటాలో వెళ్ళింది. ఆ సీటు తెలంగాణాకు చెందిన ఆర్ క్రిష్ణయ్యకు దక్కింది. ఆయన కూడా వైసీపీ ఎంపీగానే ఉంటూ రాజీనామా చేసి బీజేపీలో చేరి మళ్ళీ రాజ్యసభ సభ్యుడు అయ్యారు.విజయసాయిరెడ్డి ఆ విధంగా చేయలేదు. ఏకంగా రాజకీయ సన్యాసం అనేశారు. పైగా బలమైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు. దాంతో ఆయన వదిలేసిన ఆ సీటు ఆ మూడున్నరేళ్ల పదవీ కాలంతో కూడిన పెద్దల సభలో చాన్స్ మరో రెడ్డికే వెళ్తుంది అని ప్రచారం అయితే జోరుగా సాగుతోంది.బీజేపీ ఏపీలో బలపడాలని చూస్తోంది. దాంతో విపక్ష వైసీపీకి బలంగా ఉన్న రాయలసీమలో గట్టిగా పునాది వేసుకునేందుకు అక్కడ నుంచే మాజీ సీఎం బీజేపీ నేత అయిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం ఇస్తారని ప్రచారం సాగుతోంది. కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా రాయలసీమలో బీజేపీని మరింత పటిష్టం చేసుకోవాలని నిర్ణయించారని అంటున్నారు.మరో వైపు చూస్తే కిరణ్ కుమార్ రెడ్డికి ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు కూడా అప్పగిస్తారు అని అంటున్నారు. ఆ విధంగా ఏపీలో కమలం పార్టీ వికాసానికి రాచబాట వేసుకోవడానికి బీజేపీ చూస్తుంది అని అంటున్నారు. ఈ విధంగా ఖాళీ అయిన స్థానం తమదే అని బీజేపీ పెద్దలు స్పష్టం చేసారు అని అంటున్నారు దాంతో పోటీ పేచీకి ఎక్కడా కూటమి పార్టీలకు చాన్స్ లేనే లేదు అని తెలుస్తోంది. మొత్తానికి కిరణ్ కుమార్ రెడ్డికి ఈ విధంగా విజయసాయిరెడ్డి పెద్దల సభలో దారులు తెరచారా అన్న చర్చ వస్తోంది.

బీజేపీకి ఈ సీటు దక్కితే మాత్రం ఏపీ నుంచి బేజీపీ కోటాలో రాజ్యసభ బలం రెండు కి చేరుకుంటుంది. మరో ఏడాది కనుక ఆగితే మరిన్ని రాజ్యసభ ఖాళీలు వస్తాయని అంటున్నారు. ఏది ఏమైనా ఏపీలో బీజేపీ బలపడేందుకు ఈ పరిణామం దోహదపడుతోందని అంటున్నారు. ఏపీ నుంచి ఖాళీ అయిన ఈ రాజ్యసభ సీటు విషయంలో కూటమి పెద్దలు సమావేశమై తొందరలోనే నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# విజయసాయి రాజీనామా వేళ... వైరల్ గా కేతిరెడ్డి కామెంట్స్!



**అమరావతి :** ఈ సమయంలో వైసీపీ కీలక నేతల్లో ఒకరు, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన పోస్ట్ ఈ సందర్భంగా ఆసక్తికరంగా మారింది.వైసీపీ కీలక నేత, వైఎస్ ఫ్యామిలీకి అత్యంత సన్నిహితుడైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ పరిణామంపై ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఈ సమయంలో వైసీపీ కీలక నేతల్లో ఒకరు, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన పోస్ట్ ఈ సందర్భంగా ఆసక్తికరంగా మారింది.అవును... వైసీపీ కీలక నేత విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పడం.. ఈ క్రమంలో తాజాగా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా సమర్పించడం, దాన్ని పెద్దల సభ ఛైర్మన్ జగదీప్ దన్ కడ్ ఆమోదించడం చకచకా జరిగిపోయాయి. సాయిరెడ్డి తీసుకున్న ఈ సంచలన నిర్ణయంపై అటు చంద్రబాబు, ఇటు షర్మిల స్పందించగా.. ఈ సమయంలో కేతిరెడ్డి ట్వీట్ పై చర్చ మొదలైంది.ఇందులో భాగంగా... విజయసాయిరెడ్డి రాజీనామాపై స్పందించిన షర్మిల... జగన్ కు ఏమీ చెప్పకుండా విజయసాయిరెడ్డి రాజీనామా చేయరని.. విజయసాయిరెడ్డి ఈ సమయంలో వైసీపీని వీడారంటే అది చిన్న విషయం కాదని.. ఇంతకాలం విజయసాయిని బీజేపీ దగ్గర ఉంచే కేసుల విచారణ సాగకుండా జగన్ చేశారని ఆరోపించారు.మరోపక్క ఇదే విషయంపై తాజాగా స్పందించిన చంద్రబాబు... విజయసాయిరెడ్డి రాజీనామా అనేది వాళ్ల పార్టీ అంతర్గత సమస్య అని.. ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చని.. తాను ఆ విషయంపై ఇంతకుమించి కామెంట్ చేయనని అన్నారు. మరోపక్క... అందినకాడికి దోచుకుని, ఇప్పుడు అస్త్ర సన్యాసమా అంటూ టీడీపీ నేతలు మండిపడుతున్నారు.ఈ సమయంలో విజయసాయిరెడ్డి నిజంగానే రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నారా.. లేక, ఇది జగన్ వ్యూహాల్లో భాగమా.. అదీగాక, త్వరలో విజయసాయి కాషాయ కండువా కప్పుకునే అవకాశం ఉందా.. గతంలో సుజనా చౌదరి, సీఎం రమేష్ చేసినట్లే చేయబోతున్నారా అనే చర్చలు సాగుతున్నాయి.ఈ సమయంలో... "రాజకీయాల్లో ఏదీ అనుకోకుండా జరగదు" అంటూ ఓ ట్వీట్ కేతిరెడ్డి ఎక్స్ లో ప్రత్యక్షమైంది. ఇందులో భాగంగా... "రాజకీయాల్లో అనుకోకుండా ఏదీ జరగదు.. ఒకవేళ జరిగితే, అది ఆ విధంగా ప్లాన్ చే యబడిందని మీరు పందేం కూడా వేయవచ్చు" అని ఫ్రాంక్లిన్ డీ. రూజ్ వెల్ట్ కొటేషన్ ను పోస్ట్ చేశారు కేతిరెడ్డి.దీంతో... ఈ ట్వీట్ ని, సడన్ గా రాజకీయాలకు గుడ్ బై అంటూ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను పోల్చి చూస్తూ స్పందిస్తున్నారు నెటిజన్లు. అంటే... విజయసాయిరెడ్డి రాజీనామా అనేది ప్లాన్ చేయబడిన ఓ ఆసక్తికర పరిణామమా అనే చర్చా తెరపైకి తెస్తున్నారు.

దీంతో.. దీనిపై కేతిరెడ్డి మరింత వివరంగా స్పందిస్తారా.. లేక, ఇచ్చిన హింటే ఎక్కువ అని ఇక్కడితో వదిలేస్తారా అనే కామెంట్లు దర్శనమిస్తున్నాయి. ఇదే సమయంలో... "మాస్టర్ ప్లాన్స్ ఫ్రమ్ జగన్" అనే కామెంట్లూ దర్శనమిస్తుండటం గమనార్హం!

# వివేకా హత్య, జగన్ అక్రమాస్తుల కేసు... సాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు!



**అమరావతి :** ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపిన వివేకానంద రెడ్డి హత్య కేసుపై తాజాగా విజయసాయిరెడ్డి స్పందించారు.వైసీపీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి.. శుక్రవారం ప్రకటించినట్లుగానే శనివారం తన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ కు సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకానందరెడ్డి మరణంపై కీలక వ్యాఖ్యలు చేశారు.అవును... ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపిన వివేకానంద రెడ్డి హత్య కేసుపై తాజాగా విజయసాయిరెడ్డి స్పందించారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు నుంచి తప్పించుకోవడంలో భాగంగానే రాజీనామా చేశారనే ఆరోపణలు ఖండిస్తూ... నాడు అవినాశ్ రెడ్డికి కాల్ చేసినప్పుడు ఏమి జరిగిందనే విషయాలను వెల్లడించారు.ఇందులో భాగంగా... వైఎస్ వివేకానందరెడ్డి చనిపోయినట్లు తెలిసి షాకైనట్లు చెప్పిన సాయిరెడ్డి.. వెంటనే వైఎస్ అవినాష్ రెడ్డికి ఫోన్ చేయగా.. అవినాష్ మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని చెప్పారు. ఆ వ్యక్తి తనతో.. వివేకా గుండెపోటుతో చనిపోయినట్లు చెప్పారని.. నాడు ఫోన్ లో వచ్చిన సమాచారమే తాను మీడియాకు చెప్పానని సాయిరెడ్డి వివరణ ఇచ్చారు.ఇదే సమయంలో... తాను భగవంతుడి మీద ప్రమాణం చేసి నిజమే చెబుతున్నాను అని చెబుతూ... తాను ఎలాంటి పదవులు ఆశించో, కేసులు మాఫీ చేస్తారని హామీ తీసుకునో ఈ రాజీనామా చేయడం లేదని.. కేసులకు భయపడే వ్యక్తి తాను కాదని.. కేవలం తన వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేశానని సాయిరెడ్డి మరోసారి స్పష్టం చేశారు.ఎవరి బలవంతమూ లేదు, బెదిరింపూ లేదు, పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే వైసీపీ సభ్యత్వానికి, రాజ్యసభకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన విజయసాయిరెడ్డి.. తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ కు సమర్పించానని.. ఆయన దాన్ని ఆమోదించారని చెప్పారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఇక తన రాజీనామా విషయంపై లండన్ లో ఉన్న వైఎస్ జగన్ తో తాను మాట్లాడి అన్ని విషయాలు వివరించినట్లు చెప్పిన సాయిరెడ్డి.. జగన్ తో మాట్లాడిన తర్వాతే తన ఫైనల్ నిర్ణయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. ఇక పార్టీకి రేపు రాజీనామా చేస్తానని అన్నారు. రాజకీయాల నుంచే తప్పుకున్నాక ఇక తనకు ఎలాంటి సభ్యత్వం ఉండదని అన్నారు.ఇదే సమయంలో... రాజకీయ జీవితంలో తాను ఏనాడూ అబద్ధాలు చెప్పలేదని.. మూడు తరాలుగా జగన్ కుటుంబంతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని.. ఆ కుటుంబంతో ఏ రోజూ విభేదాలు లేవని.. ఇంతవరకు రాలేదని.. భవిష్యత్తులోనూ వచ్చే అవకాశం లేదని సాయిరెడ్డి స్పష్టం చేశారు.నాడు జగన్ తో కలిసి ఉన్న కేసుల విషయంలోనే తనను అప్రూవర్ గా మారమని ఒత్తిడి తెచ్చారని.. అందుకు తాను నిరాకరించానని.. దైవాన్ని నమ్మిన వ్యక్తిగా నమ్మకద్రోహం, మోసం సాయిరెడ్డి అన్నారు.

# దిగిరావే బంగారం : వరుసగా 8వ రోజూ ఎగబాకిన పసిడి

**హైదరాబాద్ :**గోల్డ్ రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. శుక్రవారం మార్కెట్లు క్లోజ్ అయ్యే టైంకి ఆల్ టైం హైకి చేరుకున్నాయి.

గోల్డ్ రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. శుక్రవారం మార్కెట్లు క్లోజ్ అయ్యే టైంకి ఆల్ టైం హైకి చేరుకున్నాయి. వరుసగా 8వ రోజూ ధర పెరగడంతో 99.9 శాతం స్వచ్ఛత ఉన్న బంగారం ధర పది గ్రాములు రూ.83,100కు చేరుకుంది. బంగారం ధర రూ.83,000 చేరడం ఇదే తొలిసారి.ఎరగడమే కానీ, తరగడమనేది బంగారం ధరల్లో కనిపించడం లేదు. ఎప్పటికప్పుడు ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ సరికొత్త రికార్డులను చేరుకుంటూనే ఉంది. తాజాగా ఆల్ టైం హైకి చేరుకుని సగటు వినియోగదారులకు అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. శుక్రవారం గ్రాము బంగారానికి రూ.200 పెరిగింది. దీంతో 99.9 స్వచ్ఛత ఉన్న బంగారం రూ.83,100, 99.5 శాతం ఉన్న బంగారం 82,700 చేరింది.ఇక పసిడి ధర ఎగిరెగిరి



పడుతుండటంతో వెండి కూడా అదే దారిలో పయనించింది. కిలో వెండి ధర రూ.500 పెరిగి 94,000 చేరింది.

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత బులియన్ మార్కెట్ జెట్ స్పీడుతో పరుగులు తీస్తోంది. సుంకాలు, వాణిజ్య విధానాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి పెరగింది. ఈ పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడిగా ఇన్వెస్టర్లు బులియన్ మార్కెట్ ను ఆశ్రయిస్తున్నారు. దీంతో గోల్డ్ కు క్రేజ్ పెరుగుతోందని బులియన్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అంతర్జాతీయ కమోడిటిస్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) ఒక దశలో 15.50 డాలర్ల పెరిగి 2,780.50 డాలర్లకు చేరింది. వెండి సైతం 1.53 శాతం ఎగబాకి 31.32 డాలర్లకు చేరింది. ఇక ఢిల్లీలో శనివారం ఉదయం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.75,710 వద్ద ట్రేడ్ అవుతోంది.

## కాల్పుల విరమణ ఒప్పందం.. నలుగురు మహిళా సైనికులను విడుదల చేసిన హమాస్



**ఇజ్రాయెల్:**ఇజ్రాయెల్– హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అందుకు అనుగు ణంగా తమ చెరలో ఉన్న ఇజ్రాయెల్‌కు చెందిన నలుగురు మహిళా సైనికులను హమాస్ శనివారం విడుదల చేసింది. ఆ నలుగురిని మిలిటరీ యూనిఫామ్‌లో తీసుకొచ్చి రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. అనంతరం వారిని ఇజ్రాయెల్‌కు తీసుకెళ్లారు. వీరిని విడుదల చేసినందుకు గానూ ఇజ్రాయెల్ సైతం 100కు పైగా పాలస్తీనియన్లను విడిచిపెట్టింది.ప్రస్తుతం విడుదలైన మహి ళా సైనికులను 2023 అక్టోబర్ 7న గాజా సరిహద్దుకు సమీపంలోని వహల్ ఓజ్ మిలిటరీ బేస్ నుంచి హమాస్ బంధించి తీసుకెళ్లింది.

అప్పటి నుంచి 477 రోజులుగా ఆ మహిళా సైనికులు హమాస్ చెరలోనే ఉన్నారు. కాగా, కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలిరోజు గాజా నుంచి ముగ్గురు ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రతిగా ఇజ్రాయెల్ కూడా తమ జైళ్లలో ఉన్న 100 మందికిపైగా పాలస్తీ నియనన్లకు విముక్తి కల్పించి వారిని రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించింది. కాగా, 42 రోజుల తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ చెరలో ఉన్న 2,000 మందిని ఇజ్రాయెల్ వదిలిపెట్టనుండగా.. హమాస్ సైతం తమ చెరలో ఉన్న 94 మంది బందీల్లో 33 మందికి విముక్తి కల్పించనుంది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ కోత.. రోగికి సర్జరీ నిలిపివేసిన డాక్టర్లు




**చండీగఢ్:** ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఒక రోగికి సర్జరీ చేస్తున్నారు. అయితే విద్యుత్ కోత కారణంగా ఆపరేషన్ థియేటర్‌లోని ఎమర్జెన్సీ లైట్లు ఆగిపోయాయి. దీంతో ఆ రోగికి శస్త్రచికిత్సను డాక్టర్లు నిలిపివేశారు. కరెంట్ తిరిగి వచ్చే వరకు వైద్యులు వేచి ఉన్నారు. దీని గురించి ఒక డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పంజాబ్‌లోని పాటియాలాలో ఈ సంఘటన జరిగింది. ఇటీవల ప్రభుత్వ రాజేంద్ర ఆసుపత్రికి చెందిన వైద్యుల బృందం ఆపరేషన్ థియేటర్‌లో ఒక రోగికి ఆపరేషన్ చేశారు. అయితే ఉన్నట్టుండి కరెంట్ పోయింది. దీంతో ఆపరేషన్ థియేటర్‌లోని ఎమర్జెన్సీ లైట్లు ఆగిపోయాయి. విద్యుత్ పరికరాలు కూడా పనిచేయలేదు. ఈ నేపథ్యంలో డాక్టర్లు ఆ రోగికి ఆపరేషన్ నిలిపివేశారు. కరెంట్ రాకకోసం ఎదురుచూశారు.కాగా, ఆ రోగికి ఆపరేషన్ చేస్తున్న బృందంలోని ఒక వైద్యుడు ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న ఈ దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో ఆ రోగికి ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడి యాలో వైరల్ అయ్యింది. దీంతో పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లు వెత్తాయి.మరోవైపు పంజాబ్ ఆరోగ్య మంత్రి బల్బీర్ సింగ్ ఈ సంఘటనపై స్పందించారు. ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ బ్యాకప్ వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని తెలిపారు. విద్యు త్ పునరుద్ధరణ వెంటనే జరిగిందని చెప్పారు. అయితే ఆ డాక్టర్ భయపడి ఈ వీడియోను రికార్డ్ చేసినట్లు ఆయన ఆరోపించారు. ఆ రోగికి సర్జరీలో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది ఎల్లప్పుడూ రోగి సంరక్షణపై దృష్టిసారించాలని మంత్రి బల్బీర్ సింగ్ సూచించారు.

## విజయసాయి రెడ్డి రాజీనామాపై ఎట్టకేలకు స్పందించిన వైసీపీ




**అమరావతి :** విజయసాయి రెడ్డి రాజీనామాపై ఎట్టకేలకు వైసీపీ అధిష్ఠానం స్పందించింది. విజయసాయి రెడ్డి నిర్ణయాన్ని ఆమోదిం చకపోయినప్పటికీ గౌరవిస్తున్నామని తెలిపింది. విజయాలు, కష్టకాలంలో పార్టీకి మూలస్తంభంగా అండగా ఉన్నారని తెలిపింది .రాజకీయాలను వీడి సేద్యం వైపు వెళ్లాలని విజయసాయి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని వైసీపీ తెలిపింది. పార్టీ అభివృద్ధ కోసం ఆయన అందించిన సహకారం ఎప్పటికీ తమకు అమూల్యమైనదిగానే ఉంటుందని స్పష్టం చేసింది. భవిష్యత్తు కార్యాచరణ కోసం విజయసాయికి శుభాకాంక్షలు తెలిపింది.రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని విజయసాయి రెడ్డి చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇన్నిరోజులు పార్టీలో నంబర్ 2గా వ్యవహరించిన ఆయన.. వైసీపీని వీడుతున్నానని ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. రాజకీయాలకు గుడ్ బై చెప్పిన ఆయన.. ఇవాళ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా విజయసాయి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ను రాజీనామా చేయడానికి ముందు జగన్‌తో అన్ని విషయాలను చర్చించానని తెలిపారు. పదవికి రాజీనామా చేయడం సరికాదని కూడా జగన్ సూచించారని చెప్పారు. కానీ పదవికి న్యాయం చేయలేకపోతున్నా కాబట్టే రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అబద్ధాలు చెప్పకుండా ఈ రోజుల్లో రాజకీయాలు చేయడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. దైవ భక్తుడిగా నేను అబద్ధాలు చెప్పలేను.. అందుకే తప్పుకుంటున్నానని వివరించారు.వైసీపీ కోసం 2014 నుంచి సర్వశక్తులూ వినియోగించానని విజయసాయిరెడ్డి తెలిపారు. కార్యకర్తల కోసమే నిరంతరం పనిచేశానని పేర్కొన్నారు. తాను వీడినంత మాత్రాన పార్టీకి నష్టం లేదని అన్నారు. తనలాంటి వాళ్లు పార్టీలో ఇంకా ఉన్నారని.. భవిష్యత్తులో వస్తారని స్పష్టం చేశారు

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. ఈ మార్గాల్లో వెళ్లకపోవడం బెటర్!



**హైదరాబాద్ :**రిపబ్లిక్ డే వేడుకల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆదివారం ట్రాఫిక్‌ఆంక్షలు విధించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు, రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్ర మాల దృష్ట్యా ఆంక్షలు విధించారు. జనవరి 26వ తేదీ ఉదయం 7.30 గంటల నుంచి ఉదయం11.30 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి.పంజాగుట్ట, బేగంపేట, సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలైన టివోలీ ఎక్స్ రోడ్స్, ప్లాజా ఎక్స్ రోడ్డు మార్గాలను మూసివేయనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు షెడ్యూల్ కంటే ముందే బయల్దేరి రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని సూచించారు.

## పశ్చిమ బెంగాల్‌లో మరో తృణమూల్ నేతపై కాల్పులు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు చెందిన మరో నేతపై కాల్పులు జరిగాయి. పట్టపగలు అంతా చూస్తుండగానే సాయుధ వ్యక్తులు టీఎంసీ నేతపై కాల్పులు జరిపారు. తీవ్ర బుల్లెట్ గాయాలైన ఆయనను హాస్పిటల్‌కు తరలించారు. అయితే ఆ నేత పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని నోడఖాలిలో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం బైక్‌పై వెళుతున్న స్థానిక టీఎంసీ నేత కృష్ణపాద మండల్‌పై కొందరు వ్యక్తులు దగ్గర నుంచి కాల్పులు జరిపి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆయనను కోల్‌కతాలోని ఆసుపత్రికి అందిస్తున్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సివిల్స్ కు ప్లాన్ చేస్తున్నారా? కొత్త రూల్ తెలుసా?




**హైదరాబాద్ :**జనవరి 22న విడుదలైన సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ రూల్స్ 2025 ప్రకారం సివిల్స సర్వీసెస్ పరీక్షకు అప్లికేషన్ ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.గతానికి భిన్నంగా సివిల్స్ మీద ఆసక్తి అంతకంతకూ ఎక్కువ అవుతోంది. గతంలో కొన్ని వర్గాలు వారు మాత్రమే సివిల్స్ ను టార్గెట్ చేసేవారు. ఇప్పుడు అందుకుభిన్నంగా దేశంలోనే అత్యంత క్లిష్టమైన ఈ పోటీ పరీక్షకు ప్లాన్ చేస్తునవోళ్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇదిలా ఉంటే.. తాజాగా సివిల్స కు ప్రిపేరవుతున్న వారంతా అపే గ్రేడ్ కావాల్సిన సమాచారం ఒకటి వచ్చింది. సివిల్స్ పరీక్షలకు సంబంధించి కొత్త నిబంధనను యూపీఎస్సీ తీసుకొచ్చింది.గతానికి భిన్నంగా ఇప్పుడు ప్రిలిమనరీ పరీక్షలకు అప్లై చేసుకునే వేళలోనే అభ్యర్థుల వయసు.. రిజర్వేషన్ కోటాకు సంబంధించిన ధ్రువపత్రాల్ని సమర్పించటం తప్పనిసరి చేసింది. ఇటీవల ప్రకటించిన కొత్త నియమావళి ప్రకారం ఈ మార్పు వచ్చింది.గతంలో ప్రిలిమనరీ పరీక్షలో అర్హత సాధించిన తర్వాతే అభ్యర్థులు తమ వయసు.. రిజర్వేషన్ ధ్రువీకరణ పత్రాల్ని సమర్పించాల్సి వచ్చేది.ఇటీవల మాజీ ఐఏఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేద్కర్ తప్పుడు ఓబీసీ.. మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి.. దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ కు ఎంపిక కావటం తెలిసిందే. ఈ నేపథ్యంలో అలాంటి పొరపాట్లు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెబుతున్నారు. జనవరి 22న విడుదలైన సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ రూల్స్ 2025 ప్రకారం సివిల్స సర్వీసెస్ పరీక్షకు అప్లికేషన్ ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.సదరు దరఖాస్తులోనే పుట్టిన తేదీ.. కులం.. వర్గం.. విద్యార్హతలు.. సర్వీస్ ప్రిఫరెన్స్ లు పేర్కొనాలి. అలానే వాటికి సంబంధించిన రుజువుల పత్రాల్ని కచ్చితంగా అప్ లోడ్ చేయాలి. ఒకవేళ అప్లికేషన్ తో పాటు రుజువుల్ని అప్ లోడ్ చేయకుంటే మాత్రం అభ్యర్థిత్వం రద్దు చేస్తారు. మే 25నజరిగే సివిల్ సర్వీసెస్ ప్రిలిమనరీ పరీక్ష ద్వారా 979 మందిని భర్తీ చేయనున్నారు. ఇందులో దివ్యాంగులకు 38 పోస్టులు కేటాయించారు. అప్లికేషన్లు అప్ లోడ్ చేయటానికి ఫిబ్రవరి 11 సాయంత్రం ఆరు గంటల్లోపు అప్లై చేయాల్సి ఉంటుంది.

## ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 15 శాతం వృద్ధి.. ఎన్పీఏల్లో పురోగతి ఇలా..!




**హైదరాబాద్ :**ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నికర లాభం 15 శాతం పెంచుకుంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 తృతీయ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.11,792 కోట్లు (15శాతం) గడించింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.10,272 కోట్ల నికర లాభం గడించింది. వివిధ రూపాల్లో బ్యాంకు ఆదాయం రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు పెరిగింది.2023-24 తృతీయ త్రైమాసికంలో బ్యాంకు వడ్డీ ఆదాయం రూ.36,695 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.41,300 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల మొండి బకాయిలు (ఎన్పీఏ) 2.3 నుంచి 1.96 శాతానికి తగ్గాయి. నికర మొండి బకాయిలు (ఎన్పీఏ) 0.44 నుంచి 0.42 శాతానికి దిగి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో 14.61 నుంచి 14.71 శాతానికి పెరిగింది.

## పద్మ అవార్డులను ప్రకటించిన కేంద్రం.. పారాలింపియన్ హర్వీందర్‌కు పద్మశ్రీ




**బ్రెజిల్ :**భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు.పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

## లైంగిక బంధానికి ఓకే అందుకు లైసెన్స్ కాదు.. కోర్టు కీలక వ్యాఖ్యలు!



**ఢిల్లీ:** తనపై ఆ మహిళ చేసిన అభియోగాలకు వ్యతిరేకంగా సదరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.ఇటీవల కాలంలో ఏది లైంగిక వేధింపు, మరేది కాదు అనే విషయాలపై ఉన్నత న్యాయస్థానాలు పలు స్పష్టమైన ఆదేశాలు, వివరణలు ఇస్తున్న సంగతి తెలిసిందే! ఈ సమయంలో తనపై ఓ మహిళ చేసిన లైంగిక ఆరోపణలకు వ్యతిరేకంగా ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేసిన పిటీషన్ పై విచారణ చేపట్టిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార ఆరోపణలు కొట్టివేసింది!అవును... కర్ణాటకలో అశోక్ కుమార్ అనే వ్యక్తి 2017 నుంచి సర్కిల్ ఇనిస్పెక్టర్ (సీఐ) గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అప్పటి నుంచి ఓ మహిళతో సన్నిహిత సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే... ఏమైందో ఏమో కానీ అతడు తనను శరీరకంగా, లైంగికంగా వేధిస్తున్నాడంటూ 2021 మే నెలలో సదరు మహిళ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.ఇదే సమయంలో.. తాను ఇచ్చిన కంప్లైంట్ ను వెనక్కి తీసుకోకపోతే తన పిల్లలకు హాని చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించింది. అదేవిధంగా.. 2021 నవంబర్ నెలలో తనను ఓ హోటల్ కు తీసుకెళ్లి, బలాంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడని.. అనంతరం తనను సమీపంలోని బస్టాండ్ లో వదిలి వెళ్లినట్లు తెలిపింది.ఈ ఘటన పైనా ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో... తనపై ఆ మహిళ చేసిన అభియోగాలకు వ్యతిరేకంగా సదరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చెపట్టిన ఉన్నత న్యాయస్థానం తాజాగా కీలక వ్యాఖ్యలు చేస్తూ.. సీఐపై అత్యాచార అభియోగాలను కొట్టివేసింది.ఇందులో భాగంగా... పరస్పర అంగీకారంతో కొనసాగిన లైంగిక సంబంధాన్ని అత్యాచారంగా పరిగణించలేమని.. అయితే, లైంగిక బంధానికి పరస్పర అంగీకారం అంటే మహిళపై దాడి చేయడానికి పురుషుడికి లైసెన్స్ ఇచ్చినట్లు కాదని పేర్కొంది. ఇదే సమయంలో.. దాడి, బెదిరింపుల అభియోగాలను సమర్థిస్తూ.. వీటిపై సీఐ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపింది.

## రాజీనామా ప్రచారం ఉత్తిదే.. అయోధ్య రామిరెడ్డి




**అమరావతి :**వైసీపీ నేత వి.విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆళ్ల అయోధ్యరామిరెడ్డి కూడా ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది.రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంపై వైసీపీ నేత, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి స్పందించారు. తనపై జరుగుతున్న ప్రచారం అంతా ఉత్తిదేనని ఖండించారు. తాను వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.వైసీపీ నేత వి.విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆళ్ల అయోధ్యరామిరెడ్డి కూడా ఎంపీ పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది. సోషల్ మీడియాతోపాటు ప్రధాన పత్రికల్లో పతాక శీర్షికల్లో ఈ వార్త ప్రచురితమైంది. అయితే ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అయోధ్యరామిరెడ్డి ఈ అంశంపై శుక్రవారం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఎన్నో ఊహాగానాలు వినిపించాయి. నెక్ట్స్ అయోధ్యరామిరెడ్డేనంటూ అంతా చర్చించుకున్నారు. అయితే తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంపై అయోధ్యరామిరెడ్డి శనివారం స్పందించారు. తాను వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేస్తూ రాజీనామా ప్రచారాన్ని ఖండించారు.విజయసాయిరెడ్డి, అయోధ్యరామిరెడ్డి బాగా సన్నిహితులు. దీంతోనే విజయసాయిరెడ్డి తర్వాత అయోధ్యరామిరెడ్డే రాజీనామా చేస్తారని ప్రచారం జరిగింది. వైసీపీలో టాప్ టెన్ లీడర్లలో ఈ ఇద్దరిదీ అగ్రస్థానం. దీంతో పార్టీలో కలకలం రేగింది. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి స్వయంగా ప్రకటించగా, విదేశాల్లో ఉన్న అయోధ్యరామిరెడ్డిపై ఊహాగానాలు షికారు చేశాయి. దీంతో రంగంలోకి దిగిన అయోధ్యరామిరెడ్డి తాను పార్టీని వీడేది లేదంటూ క్లారిటీ ఇచ్చారు. అయోధ్యరామిరెడ్డి రాజ్యసభా సభ్యత్వం మరో ఏడాది ఉన్నట్లు చెబుతున్నారు. తన పదవీ కాలం ఉన్నంతవరకు ఎంపీగా కొనసాగుతానని అయోధయరామిరెడ్డి తేల్చిచెప్పారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై కేఏ పాల్ ఘాటు వ్యాఖ్యలు!



**అమరావతి :** చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై కేఏ పాల్ విచురుకుపడ్డారు. ఈ గ్యాప్ లో సీఎం చంద్రబాబుపైనా మండిపడ్డారు.మెగా స్టార్ చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల పై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ మరోసారి విరుచుకుపడ్డారు. అంశం ఏదైనా, సందర్భంగా మరేదైనా పవన్ ప్రస్థావన వస్తే అంతెత్తున విరుచుకుపడే పాల్.. తాజాగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 500 కోట్ల రూపాయలు అప్పు చేయడం, అందులో డిప్యూటీ సీఎం పాత్రపైనా ఫైర్ అయ్యారు.అవును... చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పై కేఏ పాల్ విచురుకుపడ్డారు. ఈ గ్యాప్ లో సీఎం చంద్రబాబుపైనా మండిపడ్డారు. ఇందులో భాగంగా... ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి 8 నెలలు కాగా.. ఇప్పటికే సుమారు రూ.1.20 లక్షలు అప్పు చేశారని.. అంటే నెలకు 15వేల కోట్లు, రోజుకి 500 కోట్ల చొప్పున అప్పు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ నేపథ్యంలోనే చిరంజీవి, పవన్ కల్యాణ్ ప్రస్థావన తెచ్చిన పాల్... నాడు చిరంజీవి వల్ల కాంగ్రెస్ పార్టీకి పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టార్ అయిపోయాడని.. ఇప్పుడు టీడీపీ, బీజేపీలకు పదవి కోసం బానిసైపోయాడు అంటూ విమర్శించారు. అయినప్పటికీ కొంతమంది ఇంకా పవన్ కల్యాణ్ పేరు ఎత్తుతున్నారని పాల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా వీరి సామాజికవర్గం ప్రస్థావన తెచ్చిన పాల్.. వాళ్లలో చాలా మంది సిగ్గులేని వారు ఉన్నారని.. వాళ్లు మాత్రమే "డిప్యూటీ సీఎం తాలూకా" అని బోర్డులు పెట్టుకుంటున్నారని ఘాటుగా స్పందించారు. మోడీ వచ్చినప్పుడు పవన్ స్లోగన్స్ చేయాలని మెసేజ్ లు పెడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి.ఇదే సమయంలో... తన కొడుకును ముఖ్యమంత్రి చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తుంటే.. తన తప్పులను చంద్రబాబుపైకి నెట్టేసి 2029లో తాను సీఎం కావాలని పవన్ ప్లాన్ చేస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేసిన పాల్... కేవలం పదవుల కోసం ప్రాకులాటే తప్ప రాష్ట్రాన్ని బాగు చేయాలనే ఆలోచన నేతల్లో ఉన్నట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# మై ఫ్రెండ్ బిల్ గేట్స్ గిఫ్ట్ : చంద్రబాబు ట్వీట్




**అమరావతి :**తన జీవిత చరిత్ర ఆధారంగా "సోర్స్ కోడ్" అనే పుస్తకాన్ని చంద్రబాబుకు ప్రదానం చేశారు బిల్ గేట్స్. త్వరలో ఈ పుస్తకాన్ని విడుదల చేయనున్నారు.మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఓ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. తనకు గిఫ్ట్ ఇచ్చిన బిల్ గేట్స్ కు ట్యాంక్స్ చెబుతూ ఎక్స్ లో చంద్రబాబు ట్వీట్ చేశారు. బిల్ గేట్స్, చంద్రబాబు మధ్య 30 ఏళ్లుగా స్నేహం ఉంది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈ ఇద్దరు తాజాగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన ఓల్డ్ ఫ్రెండ్ చంద్రబాబుకు బిల్స్ గేట్స్ ఓ గిఫ్ట్ ఇచ్చారు. దాన్ని ఎక్స్ వేదికగా చంద్రబాబు ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు బిల్ గేట్స్ ఏ గిఫ్ట్ ఇచ్చారని ఆ ఇద్దరి భేటీ తర్వాత చర్చ జరిగింది. అయితే తనకు బిల్ గేట్స్ ఇచ్చిన గిఫ్ట్ ఇదేనంటూ చంద్రబాబు చెప్పడంతో సస్పెన్స్ తొలగిపోయింది. తన జీవిత చరిత్ర ఆధారంగా "సోర్స్ కోడ్" అనే పుస్తకాన్ని చంద్రబాబుకు ప్రదానం చేశారు బిల్ గేట్స్. త్వరలో ఈ పుస్తకాన్ని విడుదల చేయనున్నారు. అయితే ఆ కార్యక్రమానికి ముందుగానే సీఎం చంద్రబాబుకు ఓ కాపీ బహూకరించారు. దీన్ని చదివిన చంద్రబాబు ఎక్స్ వేదికగా బిల్ గేట్స్ ను అభినందించారు. తన స్నేహితుడు ఇచ్చిన పుస్తకంలో ఆయన కళాశాల రోజుల నుంచి మైక్రోసాఫ్ట్ నెలకొల్పే వరకు సాగించిన ప్రయాణం స్ఫూర్తిదాయకంగా ఉందని సీఎం అభినందించారు.దావోస్‌లో బిల్ గేట్స్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీలో ఆరోగ్యం, ఏఐ, ఇన్నోవేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానించిన విషయం తెలిసిందే. చంద్రబాబు ప్రతిపాదనపై తన సహచరులతో చర్చి ంచి ఓ నిర్ణయం తీసుకుంటానని త్వరలో రాష్ట్రానికి వస్తానని బిల్ గేట్స్ చెప్పారు.అదేవిధంగా చంద్రబాబు చొరవతో 1995లో హైదరాబాద్ వచ్చిన బిల్ గేట్స్ అక్కడ మైక్రోసాఫ్ట్ ను కంపెనీని ప్రారంభించారు. అప్పటి నుంచి బాబు, బిల్ గేట్స్ మధ్య మంచి అనుబంధం కొనసాగుతోంది. ఇక ఏఐలో పెట్టుబడులు పెట్టమని ఆహ్వా నించడంతోపాటు మిలిందా-గేట్స్ ఫౌండేషన్ ద్వారా దక్షిణ భారత్ లో ప్రజా సేవ చేయాలని బిల్ గేట్స్ ను సీఎం కోరారు. గేట్స్ ఫౌండేషన్ కు రాష్ట్రాన్ని కేంద్రంగా అభ్యర్థించారు.

## ఇండిగో: బిజినెస్ లో తోపు.. లాభాల్లో మాత్రం నేలచూపు!




**ఇండిగో :** దేశీయ విమానయాన రంగంలో తోపు. దేశీయంగా రూటు ఏదైనా ఇండిగో విమాన సర్వీసులు పది ఉంటే.. మిగిలిన అన్నీ కలిపి కూడా ఐదు కూడా ఉండని పరిస్థితిఇండిగో.. దేశీయ విమానయాన రంగంలో తోపు. దేశీయంగా రూటు ఏదైనా ఇండిగో విమాన సర్వీసులు పది ఉంటే.. మిగిలిన అన్నీ కలిపి కూడా ఐదు కూడా ఉండని పరిస్థితి. దేశీయంగా తిరుగులేని విధంగా దూసుకెళుతున్న ఇండిగో మూడో క్వార్టర్ ఫలితాలు తాజాగా వెల్లడయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి వచ్చిన లాభాలతో పోలిస్తే దాదాపు రూ.500 కోట్ల మేర లాభాలు తగ్గటం షాకింగ్ గా మారింది.వ్యాపారం జోరున సాగుతున్న వేళ.. లాభాలు తగ్గటం ఏమిటి? ఎందుకిలా? అన్నది ప్రశ్న. ఇటీవల కాలంలో విమాన ప్రయాణాలు కూడా భారీగా పెరిగాయి.గతంతో పోలిస్తే ఆక్యుపెన్సీలోనూ భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. ఛార్జీల పెంపు మీద పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న వేళ. విడుదలైన ఇండిగో లాభాలు తక్కువగా ఉండటం ఎందుకు? కారణం ఏమిటి? అన్నది ప్రశ్నలుగా మారాయి.ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికితే ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. దీనికి ముందు ఫలితాల్ని చూస్తే.. 2024-25 మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబరు - డిసెంబరు నికర లాభం 18 శాతం క్షీణించి రూ.2450 కోట్లకు పరిమితమైంది. ప్రధానంగా కరెన్సీ ఆటుపోట్లు లాభాల్ని దెబ్బ తీశాయని చెప్పాలి. గత ఏడాది ఇదే కాలంలో రూ.2998 కోట్లను కంపెనీ ఆర్జించింది. ఇక్కడో ఆసక్తికర అంశాన్ని చెప్పాలి.ఇండిగో మొత్తం ఆదాయం రూ.20,062 కోట్ల నుంచి రూ.22,993 కోట్లకు పెరిగింది. ఇంధన వ్యయాలు తగ్గాయి. ప్రయాణికుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఈ కారణాలతో రూ.3850 కోట్ల లాభం ఆర్జించింది. ఈ మూడు నెలల కాలంలో 3.11 కోట్ల మంది ప్రయాణికుల్ని గమ్యస్థానాలకు చేర్చినట్లుగా పేర్కొంది. కాకుంటే అమెరికా డాలరుతో భారత రూపాయి మారకం విలువ తగ్గటం లాభాల మీద ప్రభావాన్ని చూపింది. నిజానికి కరెన్సీ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకుంటే.. కంపెనీ లాభం రూ.3850 కోట్లకు పెరిగినట్లుగా చెప్పాలి. కరెన్సీ ప్రభావం లాభాల మీద దాదాపు రూ.1400 కోట్ల మేర పడటం గమనార్హం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# రోహిత్ కోసం ఆయుష్ త్యాగం



ఓ మ్యాచ్ లో సెంచరీ బాదితే, ఆ క్రికెటర్ కు కచ్చితంగా తదుపరి మ్యాచ్ లో అవకాశం దక్కే ఛాన్స్ ఉంటుంది. కానీ ఓ ఆటగాడికి మాత్రం అలా జరగలేదు. అతడు సీనియర్ క్రికెటర్ కోసం తన స్థానాన్ని త్యాగం చేయాల్సి వచ్చింది. అదీనూ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కోసం. రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూకశ్మీర్– ముంబయి మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబయి జట్టు తరఫున ఓపెనర్ గా కెప్టెన్ రోహిత్ శర్మ బరిలోకి దిగాడు. అతడితో పాటు భారత యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఈ జట్టుకే ప్రాతినిథ్యం వహించాడు. రహానె కెప్టెన్సీలో వీరిద్దరు బరిలోకి దిగారు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో వీరిద్దరూ రాణించలేకపోయినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పర్వాలేదనిపించారు. ఈ క్రమంలోనే రోహిత్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్ వదులుకోవాల్సి వచ్చింది. దీంతో బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే తాజాగా ఈ విషయంపై మాట్లాడిన ఆయుష్.. రోహిత్ కోసం ఇష్టంతోనే స్థానం వదులుకున్నట్లు తెలిపాడు. “రోహిత్ శర్మ ఆటను చూస్తూ పెరిగాను. టీవీల్లో అతడి బ్యాటింగ్ ఎంజాయ్ చూశా. ఇప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నాడు. ఇది చాలా ఆనందంగా ఉంది. నా మెంటార్ తో ఉండటం ఓ ప్రత్యేకమైన అనుభూతి. ఎన్నో విషయాలను నేర్చుకుని ముందుకు వెళ్తాను” అని ఆయుష్ అన్నాడు. ఆయుష్ కెరీర్ లో ఇప్పటి వరకు 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లను ఆడాడు. గతేడాది అక్టోబర్ లో ముంబయి జట్టు తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్ లోకి అరంగేట్రం చేశాడు. రెండు శతకాలు, ఓ అర్ధ శతకం, ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 135.50 స్ట్రైక్ రేట్ తో, 65.42 యావరేజ్ తో 458 పరుగులు చేశాడు.

# ఐసీసి 2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ ప్రకటన

- **11 మంది ఆటగాళ్లతో జట్టు జాబితా విడుదల**
- **సారథిగా రోహిత్ శర్మ ఎంపిక**



2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్?ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శనివారం ప్రకటించింది. గతేడాది టీ20 ఫార్మాట్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన 11 మంది ఆటగాళ్లతో జట్టును విడుదల చేసింది. ఈ జట్టుకు వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ రోహిత్ శర్మనే సారథిగా ఎంపికయ్యాడు. రోహిత్ సహా ఈ జట్టులో నలుగురు టీమ్ఇండియా ప్లేయర్లకు చోటు దక్కింది. హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్? ఉన్నారు. అయితే ఈ జట్టులో అత్యధికంగా భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు ఉండడం విశేషం. మిగతా ఏ జట్టు నుంచి కూడా ఇద్దరు ఈ జట్టులో చోటు దక్కించుకోలేదు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్, జింబాబ్వే, శ్రీలంక, అఫ్గానిస్థాన్? దేశాల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది పొట్టి ఫార్మాట్? క్రికెట్?లో రోహిత్ శర్మ అత్యుత్తమంగా రాణించాడు. 11 మ్యాచ్?ల్లో 378 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. ఇక టీ20 వరల్డ్?కప్?లోనూ హిట్?మ్యాన్ అద్భుతంగా ఆడాడు. సూపర్ 8లో ఆస్ట్రేలియాపై 92 పరుగులతో రఫ్ఫాడించాడు. అలాగే టీమ్ఇండియా విశ్వవిజేతగా నిలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు.జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్, బాబర్ అజామ్, నికోలస్ పూరన్, సికిందర్ రజా, హార్దిక్ పాండ్య, రషీద్ ఖాన్, వానిందు హసరంగ, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

# చెన్నై మ్యాచ్‌కి జట్టులో 2 మార్పులు

**- నితీశ్ రెడ్డి, రింకూలకు దక్కని చోటు**

చెన్నైలో ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టీ20లో టాస్ నెగ్గిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. తొలి టీ20లో నెగ్గిన భారత్ ఈ మ్యాచ్ లోనూ విజయం సాధించి, సిరీస్ లో ఆధిక్యాన్ని 2–0తో చేసుకోవాలని భావిస్తోంది. అయితే పక్కటెముకల నొప్పితో నితీశ్ రెడ్డి టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. రింకూ కూడా గాయంతో దూరమయ్యాడు. వారి స్థానంలో వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చారు. ఇక, ఒకరోజు ముందే తుదిజట్టును ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టులో రెండు మార్పులు చేసింది. జాకబ్ బెతెల్ స్థానంలో జేమీ స్మిత్ పేసర్ గస్ అట్కిన్సన్ స్థానంలో బ్రైడెన్ కార్స్ ను జట్టులోకి తీసుకుంది. పేస్ దళాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకుగాను ఈ మార్పు చేసినట్లు కనిపిస్తోంది. తొలి మ్యాచ్ లో భారీగా పరుగులు సమర్పించుకున్న అట్కిన్సన్ పై అందుకే వేటు వేసింది. పొట్టి ఫార్మాట్లో భారత్ కు అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు ఇరుజట్ల మధ్య



25 మ్యాచ్ లు ఆడగా, 14 టీ20లను భారత్ నెగ్గగా, 11 మ్యాచ్ ల్లో ఇంగ్లాండ్ గెలుపొందింది. ఇక కోల్కతాలో జరిగిన మ్యాచ్ లో ఆరంభంలో వికెట్ నుంచి లభించిన మద్దతుతో భారత బౌలర్లు రెచ్చిపోయారు. ఫైర్ పవర్ తో కూడిన జోస్ బట్లర్ సేనను కట్టడి చేశారు. ముఖ్యంగా వరుణ్ చక్రవర్తి ప్రత్యర్థి బ్యాటర్లకు కొరకరాని కొయ్యలా మారాడు. మూడు కీలకమైన వికెట్లు తీసి సత్తా చాటాడు. అలాగే ఆరంభంలోనే రెండు వికెట్లు తీసిన అర్షదీప్ సింగ్.. ఇంగ్లాండ్ ను కట్టడి చేశాడు. అలాగే 97 వికెట్లతో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లోనే వంద వికెట్ల మార్కును చేరుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. దీంతో ఈ వంద వికెట్ల క్లబ్బులోకి ప్రవేశించిన తొలి భారత బౌలర్ గా నిలవనున్నాడు. ఇక బౌలర్లలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ సమయోచితంగా రాణించాడు. గత కొంతకాలంగా ఏ ఫార్మాట్ అయిన దూకుడైన ఆటతీరుతో వార్తల్లో నిలవడం ఇంగ్లాండ్ కు ఆనవాయితీగా వస్తోంది. ఐదు టీ20ల సిరీస్ కు ముందు ఆ జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ ఫియర్లెస్ క్రికెట్ ఆడతామని హెచ్చరికలను భారత జట్టుకు పంపాడు. అయితే కోల్కతాలో జరిగిన మ్యాచ్ లో మాత్రం ఇంగ్లాండ్ బ్యాటర్లు తేలిపోయారు. బట్లర్ ఫిఫ్టీ చేయడం మినహా మిగతా బ్యాటర్లు రాణించలేకపోయారు. హ్యారీ బ్రూక్ మాత్రమే రెండంకెల స్కోరును చేరగా, మిగతావారు సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. దీంతో ఈ మ్యాచ్ లో తమ బ్యాటింగ్ పవర్ ను రుచి చూపించాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. జట్టులో హిట్టర్లకు లోటేం లేదు. లియామ్ లివింగ్ స్టన్, జోస్ బట్లర్, బ్రూక్, డకెట్ తదితర హిటర్లకు లోటేం లేదు. ఇక బౌలింగ్ లో జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, ఆదిల్ రషీద్ లతో పటిష్టంగా ఉంది. ఈ మ్యాచ్ లో నెగ్గి సిరీస్ సమం చేయడంతోపాటు గతేడాది టీ20 ప్రపంచకప్ సెమీస్ లో భారత్ చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది. భారత్ ప్లేయింగ్ లెవన్ : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్.ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్ : జోస్ బట్లర్ (కెప్టెన్), డకెట్, బ్రూక్, లివింగ్ స్టన్, జేమీ స్మిత్, ఫిల్ సాల్ట్, జేమీ ఒవర్టన్, బ్రైడెన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్



# ముంబైకి ఊహించని పరాజయం

- **జమ్మూ కశ్మీర్‌తో తలపడ్డ ముంబై**
- **ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమి**

ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024–25లో ముంబైకి ఊహించని పరాజయం ఎదురైంది. జమ్మూ కశ్మీర్‌తో శనివారం ముగిసిన మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ముంబైకి ఇది రెండో పరాజయం. వరుస విజయాలతో జోరు మీదున్న ముంబైకి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీఎంట్రీ నష్టం చేసింది. అతనితో పాటు స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా బరిలోకి దిగడంతో ఫామ్‌లో ఉన్న 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్‌ను పక్కనపెట్టారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ దారుణంగా విఫలమయ్యారు. 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జమ్మూ కశ్మీర్ 49 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసి గెలుపొందింది.’ అంతకు ముందు 274/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ముంబై 290 పరుగులకు ఆలౌటైంది. శార్దూల్ ఠాకూర్(135 బంతుల్లో 18 ఫోర్లతో 119) సెంచరీతో రాణించగా.. తనూష్ కోటియన్(136 బంతుల్లో 6 ఫోర్లతో 62) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. కానీ జమ్మూ కశ్మీర్ బ్యాటర్లు సమష్టిగా రాణించి సంచలన విజయాన్ని అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై 120 పరుగులకే కుప్పకూలింది. అనంతరం జమ్మూ కశ్మీర్ 206 పరుగులు చేసి 86 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. ఈ ఆధిక్యం ఆ జట్టుకు కలిసొచ్చింది. గ్రూప్‌లో ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన ముంబై 3 మ్యాచ్‌లు గెలిచి మరో రెండింటిలో ఓటమిపాలైంది.ఓ మ్యాచ్ డ్రా అయ్యింది. జమ్మూ కశ్మీర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత మాడిసన్ కీస్

2025 ఆస్ట్రేలియా ఓపెన్?లో బెలారస్ టెన్నిస్ స్టార్ సబలెంకకు షాక్ తగిలింది. ఈ టోర్నీలో శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్?లో ఆమె ఓడింది. టైటిల్ పోరులో సబలెంకను ఢీ కొట్టిన అమెరికా అమ్మాయి మాడిసన్ కీస్ ఛాంపియన్‌గా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో 6–3, 2–6, 7–5 తేడాతో సబలెంకను మట్టికరిపించిన మాడిసన్ కీస్ కెరీర్?లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించింది. ఇది మాడిసన్ కీస్‌కు తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఫైనల్లో విజయం ద్వారా మాడిసన్ కీస్.. ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచి కేవలం 26 ఏళ్ల వయసులోనే మూడు గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచిన టెన్నిస్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాలని భావించిన సబలెంక ఆశలపై నీళ్లు చల్లింది.

# ఐసీసీ టీ20ఐ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా అర్ష్‌దీప్ సింగ్

వెస్టిండీస్, యూఎస్ఏలో జరిగిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 విజేతగా నిలిచిన భారత్.. ఎన్నో ఏళ్ల కరువుకు స్వస్తి చెప్పింది. ఇందులో అర్ష్‌దీప్ సింగ్ కీలకపాత్ర పోషించాడు. పవర్‌ప్లే, డెత్ బౌలర్‌లలో డేంజరస్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో 2024లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా ఐసీసీ అవార్డ్ గెలుచుకున్నాడు. ఐసీసీ పురుషుల టీ20ఐ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికయ్యాడు. ఈ 25 ఏళ్ల లెఫ్ట్ ఆర్మర్ చాలా కాలంగా అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి ఈ లెఫ్ట్ ఆర్మ్ పేస్ బౌలర్ సామర్థ్యంపై



టీమిండియా చాలా నమ్మకం ఉంచింది. వరుసగా అవకాశాలు ఇస్తూ, ప్రోత్సహి స్తోంది. ముఖ్యంగా పొట్టి ఫార్మాట్‌లో డేంజరస్‌గా మారిన అర్షదీప్.. భారత జట్టుకు కీలక బౌలర్‌గా మారాడు. ఇక 2024 టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ స్థాయి బౌలర్‌గా తనను తాను పూర్తిగా నిరూపి ంచుకున్నాడు. కొత్త బంతితోనూ, పాత బంతితోనూ వికెట్లు తీయడం, ఎలాంటి మైదానాల్లోనైనా సత్త చాట డం అలవాటు చేసుకున్నాడు. కేవలం 18 మ్యాచ్‌లలో 36 వికెట్లు పడగొట్టిన అర్ష్‌దీప్ ఈ ఏడాది %ు%20 ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశాన్ని టైటిల్‌కు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాడు. క్యాలెండర్ ఇయర్‌లో అర్ష్‌దీప్ కంటే ప్రపంచంలోని నలుగురు ఆటగాళ్లు మాత్రమే ఎక్కువ వికెట్లు తీశారు. వారిలో సౌదీ అరేబియాకు చెందిన ఉస్మాన్ నజీబ్ (38), శ్రీలంకకు చెందిన వనిందు హసరంగా (38), యూఏఈకు చెందిన జునైద్ సిద్ధిక్ (40), హాంకాంగ్‌కు చెందిన ఎహ్సాన్ ఖాన్ (46) ముందున్నారు. ఈ బౌలర్లలో, హసరంగ మాత్రమే పూర్తి సభ్య దేశం తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ కేవలం 15.31 సగటుతో వికెట్లు తీశాడు. అటు పవర్‌ప్లే, ఇటు డెత్ ఓవర్లలో ప్రధానంగా బౌలింగ్ చేసినప్పటికీ, ఈ సంవత్సరాన్ని 7.49ఎకానమీ రేటుతో ముగించాడు.



# ఆకట్టుకుంటున్న అదితి ఫొటోలు

స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫేమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తైహెూ జతకట్టింది.స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫేమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివకార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్



అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. భైరవం బ్యూటీ భలే ఉందే.. అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# రాజాసాబ్‌లో నా పాత్రను ఊహించలేరు : నిధి అగర్వాల్

నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశపరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్విం చింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతు న్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రా యాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజాసాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



# రాజమౌళి ప్రాజెక్టు షురూ


టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. సింహన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడు దల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకొ చ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.



# డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాత గా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియే ట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. యాథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.

# తిరుమలను దర్శించుకున్న నితిన్



టాలీవుడ్ నటుడు నితిన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. తన కొడుకుతో మొదటిసారి ఆలయానికి వచ్చిన నితిన్ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల హీరో నితిన్‌ను చూడటానికి, వారితో ఫోటోలు దిగడానికి భక్తులు ఉత్సాహం చూపారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా, టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 57,655 మంది భక్తులు దర్శించుకోగా 20,051 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 2.73 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

# మా అమ్మకు హార్ట్‌స్ట్రోక్ రాలేదు

**- బాగానే ఉంది : దిల్‌రాజ్**



ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ దాడుల నేపథ్యంలో అతడి తల్లి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై మీడియా ముందు స్పందించారు దిల్ రాజు. ఐటీ దాడులు జరుగుతున్న క్రమంలో నేను అధికారులతో ఉండగా.. ఈ నెల 19న అమ్మకి దగ్గు, జలుబు ఎక్కువయ్యి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకొని ఇంటికి వచ్చింది. అయితే ఇంటికి వచ్చిన అనంతరం సడన్‌గా దగ్గు ఎక్కువ అవ్వడంతో మళ్లీ వెంటనే ఆసుపత్రికి తరలించాం. కానీ ఈ విషయంలో కొన్ని మీడియా ఛానల్స్ ఆమెకి హార్ట్ ఎటాక్ అని.. ఇంకెదో అని రాశారు. అవేం లేవు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 8096660656